News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :363 | ఖమ్మం | గురువారం ఫిబ్రవరి 12, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad





# ఇండియాను అమ్మేశారు

## యూఎస్ డీల్ పై రాహుల్

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- ఆర్థిక మంత్రి నవ్వుతూ ఉంటారు.. మన డేటాతో ఏం చేశారని లోక్‌సభలో ప్రశ్న
- ఈ ఒప్పందంతో దేశ టెక్స్‌టైల్ పరిశ్రమ, రైతులు నాశనమవుతారని ఆరోపణ
- దేశ ప్రయోజనాలను అమెరికాకు అమ్మేశారంటూ సంచలన వ్యాఖ్యలు
- ఇంధన స్వాతంత్ర్యాన్ని కూడా అమెరికాకు తాకట్టు పెట్టారని ధ్వజం

న్యూ దిల్లీ: భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంలో మన డేటాయే కీలకమని లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. ఇరుదేశాల మధ్య కుదిరిన ఒప్పందంలో భారతీయుల్ని బానిసలుగా చూడొద్దని, మేమూ మీతో సమానమే అని రాహుల్ తేల్చిచెప్పారు. శక్తి, ఆర్థిక బలంతో ప్రపంచాన్ని మీరు శాసించే రోజులు పోయాయని ట్రంప్ కు తెలిపారు. ఈ మేరకు ట్రంప్ తో పాటు ఒప్పందం కుదుర్చుకున్న కేంద్రానికీ రాహుల్ చురకలు అంటించారు. ఇండియా కూటమి అధికారంలో ఉండి ఉంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను భారత్ ను తమ బానిసగా

- మిగతా2లో

## మున్సిపల్ ఎన్నికల్లో 73.01 శాతం

# పోలింగ్..



- ప్రశాంతంగా ముగిసిన తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్
- రాష్ట్రవ్యాప్తంగా 73.03 శాతం పోలింగ్ నమోదు
- అత్యధికంగా చౌటుప్పల్‌లో, అత్యల్పంగా నందికొండలో ఓటింగ్
- ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు, 14న మేయర్, చైర్‌పర్సన్ల ఎన్నిక

### 91.91% చౌటుప్పల్ ఫస్ట్..
### 59.68% పోలింగ్‌యితో నందికొండ లాస్ట్ !



హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో 73.01 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో అత్యధికంగా 91.91 పోలింగ్ శాతం నమోదైంది. అత్యల్పంగా నల్గొండ జిల్లా నందికొండ మున్సిపాలిటీలో 59.68 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. ఇక.. కార్పొరేషన్ల విషయానికొస్తే.. నల్గొండ కార్పొరేషన్‌లో అత్యధికంగా 77.36 శాతం పోలింగ్

- మిగతా2లో



## కొడంగల్ లో ఓటేసిన సీఎం..
## మధిరలో డిప్యూటీ సీఎం

- మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రముఖులు
- మంచిర్యాలలో మంత్రి వివేక్ వెంకటస్వామి
- కేంద్రమంత్రి బండి సంజయ్, కామారెడ్డిలో షబ్బీర్ అలీ..
- సాయంత్రం 5 గంటలకు ముగియనున్న పోలింగ్

- మిగతా2లో





## ఖర్గేతో సీఎం భేటీ

రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం దిల్లీ చేరుకున్నారు. రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. దావోస్ పర్యటన, హార్వర్డ్‌లో జరిగిన శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. రేవంత్‌రెడ్డి గురువారం కొందరు కేంద్రమంత్రులను కలిసి

- మిగతా2లో

## ఏ అధికారంతో కూల్చివేతలు చేపట్టారు

### ఏకపక్ష నిర్ణయాలు చెల్లవు

- మిగతా2లో

### కంచె తొలగించాలంటూ హైడ్రాకు హైకోర్టు ఆదేశం

కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో ఆక్రమణలను ఏ అధికారంతో తొలగించారని హైడ్రాను హైకోర్టు నిలదీసింది. ఆక్రమణల నిరోధంలో హైడ్రా చర్యలు అభినందనీయమే కానీ సహజ న్యాయసూత్రాలను పాటించడం తప్పనిసరని తెలిపింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగ్‌లోని సర్వే నం.300 నుంచి 303, 306 నుంచి 311, 313 నుంచి 315 వరకు 1,608 చదరపు గజాల స్థలంలోని



## వందేమాతరం తర్వాతే జనగణమన

### ఆలాపనపై కేంద్ర హోంశాఖ ఆదేశం



దిల్లీ: అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గీతం జనగణమన ఆలపించడానికి ముందే జాతీయ గేయం వందేమాతరంలోని 6 చరణాలను పాడాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రపతి పాల్గొనే, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే, గవర్నర్లు మాట్లాడే కార్యక్రమాల్లో తొలుత 3 నిమిషాల 10 సెకన్లు ఉండే వందేమాతరంలోని 6 చరణాలను ఆలపించాలని సూచిస్తూ గత నెల 28వ తేదీన కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 'రెండింటినీ ఆలపించాల్సిన సమయంలో వందేమాతరాన్నే

- మిగతా2లో



## మున్సిపల్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ హవా!

- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ విజయం అంచనా
- దాదాపు 70 నుంచి 85 మున్సిపాలిటీలు గెలుచుకోనున్న అధికార పార్టీ
- బీఆర్ఎస్, బీజేపీలు చాలా వెనుకబడి ఉన్నాయని తేల్చిన సర్వేలు
- నిజామాబాద్, కరీంనగర్‌లలో బీజేపీకి, మిగిలిన కార్పొరేషన్లలో కాంగ్రెస్‌కు ఆధిక్యం
- ఫిబ్రవరి 13న వెలువడనున్న అధికారిక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

తెలంగాణలో బుధవారం ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఈ ఎన్నికల పోలింగ్ అనంతరం విడుదలైన సర్వేలన్నీ కాంగ్రెస్‌కే పట్టం కట్టాయి. ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఓటర్లను ఆకట్టుకోవడంలో విఫలమైనట్లు ఈ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి.వివిధ సర్వే సంస్థల అంచనాలను పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం కాంగ్రెస్ 68 నుంచి 76 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని వెల్లడించగా, బీకాన్ సర్వే ఏకంగా 80-85 పీఠాలు గెలుచుకుంటుందని పేర్కొంది. ఇదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ 8 నుంచి 36 స్థానాలకు, బీజేపీ 3 నుంచి 6 స్థానాలకు పరిమితం కావచ్చని ఈ సర్వేలు అంచనా వేశాయి.

- మిగతా2లో

## బాబ్రీ నిర్మాణం ఎన్నటికీ జరగదు..

- ఖయామత్ వరకు వేచి చూసినా ఉపయోగంలేదన్న సీఎం
- అయోధ్య రామాలయంపై చెప్పింది చెప్పినట్టే చేసి చూపించామని వ్యాఖ్య
- భారతదేశంలో సనాతన ధర్మం ఇమిడిపోయిందన్న యూపీ సీఎం

- మిగతా2లో



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా!

- మొదటి పేజీ తరువాయి

వార్డుల వారీగా చూస్తే, ఆపరేషన్ చాణక్య సర్వే మరింత లోతైన విశ్లేషణ అందించింది. మొత్తం మున్సిపల్ వార్డుల్లో కాంగ్రెస్‌కు 1400–1449 వార్డులు (48% ఓట్లు), బీఆర్ఎస్‌కు 745–793 వార్డులు (26% ఓట్లు), బీజేపీకి 358–399 వార్డులు (13% ఓట్లు) దక్కే అవకాశం ఉందని తెలిపింది. ఆశ్చర్యకరంగా జనసేన పార్టీ 30–35 వార్డులు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొనడం గమనార్హం. ఇక 7 మున్సిపల్ కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపిస్తోంది. అయితే, ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో బీజేపీ ఆధిక్యం ప్రదర్శించవచ్చని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. మహబూబ్‌నగర్, మంచిర్యాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లలో కాంగ్రెస్ ఏకపక్ష విజయం సాధిస్తుందని తెలిపింది. కొత్తగూడెంలో కాంగ్రెస్‌కు, సీపీఐకి మధ్య గట్టిపోటీ ఉండగా, బీఆర్ఎస్ మూడో స్థానానికే పరిమితం కావచ్చని సర్వేలు చెబుతున్నాయి. సామాజిక వర్గాల వారీగా ఎస్సీ, ముస్లిం మైనారిటీ ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.
మొత్తం మీద, ఈ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమైతే తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత బలోపేతం చేసుకున్నట్లే. అయితే ఇవి కేవలం అంచనాలు మాత్రమేనని, అసలు ఫలితాలు ఫిబ్రవరి 13న జరిగే ఓట్ల లెక్కింపు తర్వాతే వెల్లడవుతాయి. ఈ ఫలితాలపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# ఇండియాను అమ్మేశారు

-మొదటిపేజీ తరువాయి

కాకుండా సమానంగా చూడాలని చెప్పేదని రాహుల్ గాంధీ తెలిపారు. అమెరికాతో కుదిరింది ఒక వికృత ఒప్పందం అన్నారు. భారత్–అమెరికా ఇద్దరూ వాణిజ్య ఒప్పంద నిబంధనలు ఖరారు చేయకుండా ట్రంప్ కు ఏకపక్షంగా ఈ అవకాశం ఇచ్చినందుకు కేంద్రం పై రాహుల్ నిప్పులు చెరిగారు. ఇది అమెరికాతో భారత్ చర్చలు జరిపే అవకాశాన్ని బలహీనపర్చిందన్నారు. ట్రంప్ కు మూడు విషయాల్లో రాహుల్ ఈ సందర్భంగా మూడు సందేశాలు పంపారు. ఇందులో అతి ముఖ్య మైన విషయం భారతీయ డేటా అన్నారు. ఇండియా కూటమి ట్రంప్ తో చర్చలు జరుపుతుంటే, తాము మొదట చెప్పేది ఏమిటంటే, మీరు మీ డాలర్ ను కాపాడుకోవాలనుకుంటే, మేము మీ స్నేహితులం, మీ డాలర్ ను కాపాడుకోగల అతిపెద్ద ఆస్తి భారతీయ ప్రజలతో ఉంది. మీరు ఈ డేటాను యాక్సెస్ చేయాలనుకుంటే, దయచేసి మీరు మాతో సమానంగా మాట్లాడబోతున్నారని అర్థం చేసుకోండి. మేము మీ సేవకులమని మీరు మాతో మాట్లాడబోవడం లేదన్నారు. రెండవది భారతదేశం తన ఇంధన భద్రతను కాపాడుకుని ఉండాల్సిందని రాహుల్ తెలిపారు. కొత్త వాణిజ్య ఒప్పందం ప్రకారం భారత్ తన రష్యన్ చమురు కొనుగోళ్లను ఆపడానికి అంగీకరించిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యను రాహుల్ గుర్తు చేశారు. మూడో విషయం రైతుల సమస్య అన్నారు. ట్రంప్ కూ ఓటర్లు ఉన్నారని, తమ రైతులను రక్షించు కోవాల్సిన అవసరం ఉందని ఆయన భావిస్తున్నట్లు తమకు అర్థమవుతోందని, కానీ తామూ తమ రైతులను కూడా రక్షించుకోవాల్సి ఉందన్నారు. తాము ఈ విషయలో పాకిస్తాన్ తో సమానంగా ఉండలేమన్నారు. ఇప్పుడు మనం ఎవరి నుండి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తుందని, మన ప్రధానమంత్రి కాదని రాహుల్ విమర్శించారు. మీరు భారతదేశాన్ని అమ్మేశారంటూ ప్రధాని మోదీ ని ఉద్దేశించి రాహుల్ వ్యాఖ్యానించారు. మీకు భారతదేశాన్ని అమ్మడానికి సిగ్గు లేదా?, మీరు మన తల్లి భరతమాతను అమ్మేశారన్నారు. ప్రధాని కళ్లలో ఈ మేరకు భయం కనిపిస్తోందన్నారు.

# ఏ అధికారంతో కూల్చివేతలు చేపట్టారు

- మొదటి పేజి తరువాయి

పలు ప్లాట్లకు ఉన్న కాంపౌండ్‌ను కూల్చివేసి కంచె వేయడాన్ని సవాల్ చేస్తూ గొర్ల రాహుల్‌యాదవ్ మరో ఏడుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది ఎ.రవీందర్‌రెడ్డి, న్యాయవాది పి.పంకజ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఈ స్థలానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌లో పిటిషనర్ల హక్కులను ధ్రువీకరిస్తూ కింది కోర్టు తీర్పు వెలువరించిందని, దీనిపై అధికారులు దాఖలుచేసిన అప్పీలు పెండింగ్‌లో ఉందన్నారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కాంపౌండ్ తొలగించి కంచె వేసి బోర్డు పెట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి ఏ అధికారంతో కూల్చివేశారని ప్రశ్నించగా.. హైడ్రా తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ జరిగిందని హైడ్రా దృష్టికి వచ్చినా, మౌఖికంగా ఫిర్యాదు అందినా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వాదనతో న్యాయమూర్తి విభేదిస్తూ ఆక్రమణదారులైనా నోటీసు ఇవ్వడం తప్పనిసరన్నారు. పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి నుంచి ఎలాంటి అనుమతి పొందకుండా ఏకపక్షంగా కంచె వేయడానికి వీల్లేదన్నారు. దాన్ని తొలగించి, ఆదేశాల అమలు నివేదికను కోర్టుకు సమర్పించాలంటూ విచారణను ఈ నెల 24కు వాయిదా వేశారు.

# కొడంగల్ లో ఓటేసిన సీఎం.. మధిరలో డిప్యూటీ సీఎం

తెలంగాణలోని 116 మున్సిపాలిటీలలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కొనసాగుతోంది. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. కాసేపట్లో ఆయన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుని ఢిల్లీకి వెళతారని సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కరీంనగర్ జ్యోతి నగర్‌లోని ఎస్సార్ హై స్కూల్ కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి
ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు
వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగియనుంది.

# మున్సిపల్ ఎన్నికల్లో 73.01 శాతం పోలింగ్..

- మొదటి పేజి తరువాయి

నమోదు కాగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌శ్రీలో అత్యల్పంగా 59.12 శాతం పోలింగ్ నమోదు కావడం గమనార్హం. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు బుధవారం జరిగాయి.
2 వేల 569 వార్డులు, 412 డివిజన్లలో పోలింగ్ జరిగింది. మొత్తం 8 వేల 191 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌జరిగింది. ఎన్నికల నిర్వహణ కోసం 40 వేల మందికి పైగా సిబ్బంది విధులు నిర్వర్తించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి ఎన్నికల సంఘం ప్రతీ పోలింగ్‌కేంద్రంలో సీసీ కెమెరాలతో వెబ్ కాస్టింగ్ చేసింది. ఫిబ్రవరి 13న ఉదయం 8 గంటల నుంచి 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్ల ఎన్నికల కౌంటింగ్ మొదలవుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపోటములపై ఆయా పార్టీల నేతలు ఎవరి ధీమాలో వారున్నారు.

# ఖర్గేతో సీఎం భేటీ

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించాయి.

# మహారాష్ట్రలో దేశంలోనే మొట్టమొదటి మ్యూజికల్ రోడ్డు..

ముంబై కోస్టల్ రోడ్ (ఎంసీఆర్పీ) లోని కొంత భాగం దేశీయ మొట్టమొదటి సంగీత రహదారిగా (మ్యూజికల్ రోడ్డు) మారింది. హంగేరియన్ టెక్నాలజీ సహకారంతో కోస్టల్ రోడ్డులోని నారిమన్ ప్రాంతం నుంచి వర్లి వైపు వెళ్లే క్యారేజ్‌వేపై 700 మీటర్ల మేర పలు సంగీత స్ట్రిప్‌లను ఏర్పాటు చేశారు. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు స్లమ్‌డాగ్ మిలియనీర్ సినిమాలోని 'జయహో' పాటను వినిపించనుంది. ఈ పాటను దేశానికి అంకితం చేయడానికి, ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి ఈ విధంగా డిజైన్ చేసినట్లు సంబంధిత
అధికారులు తెలిపారు. ఈ మ్యూజికల్ రోడ్డు ఈ మార్గం గుండా వాహనదారులను అలరిస్తుందని అన్నారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.6.21 కోట్ల వ్యయం అయినట్లు అధికారులు తెలిపారు.

# బాబ్రీ నిర్మాణం ఎన్నటికీ జరగదు..

బాబ్రీ మసీదు నిర్మాణం ఇక ముగిసిన కథేనని, మసీదు పునర్నిర్మాణం ఎన్నటికీ జరగదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తేల్చిచెప్పారు. అలాంటి ఆశలు ఎవరికైనా ఉంటే తుడిచేసుకోవాలని హితవు పలికారు. ఖయామత్ (ప్రపంచం అంతమయ్యే రోజు) వచ్చే వరకూ ఎదురుచూసినా సరే వారి కలలు కల్లలుగానే మిగిలిపోతాయని స్పష్టం చేశారు. ఆ రోజు కోసం ఎదురుచూసేవారు అలాగే కుళ్ళిపోతారని, కానీ అలాంటి రోజు ఎప్పటికీ రాదని ఎద్దేవా చేశారు. అయోధ్యలో రామమందిరం నిర్మిస్తామని చెప్పాం.. చెప్పినట్లుగానే అదే చోట రాముడి గుడి కట్టామని యోగి గుర్తుచేశారు. భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలు, సనాతన ధర్మం ఎన్నటికీ నిలిచి ఉంటాయని చెప్పారు. భారత్ లో సనాతన ధర్మం కలగలిసిపోయిందని, వాటిని వేరు చేయాలన్న ప్రయత్నం ఎన్నటికీ నెరవేరదని అన్నారు. దేశంలో కాషాయ జెండా రెపరెపలు కొనసాగుతూనే ఉంటాయని, దేశ గౌరవాన్ని అది ఇనుమడిస్తుందని యోగి పేర్కొన్నారు. అయోధ్య రామాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ కాషాయ జెండా ఎగరవేయడం సనాతన ధర్మానికి ప్రతీక అని కొనియాడారు. ఈ సందర్భంగా అవకాశవాదుల గురించి యోగి తన ప్రసంగంలో ప్రస్తావించారు. కొందరికి కష్టాల్లోనే రాముడు గుర్తుకు వస్తాడని, వారిని ఆ రాముడు కూడా మర్చిపోతాడని ఎద్దేవా చేశారు. ఉత్తరప్రదేశ్ లో 2017 నాటి కల్లోల పరిస్థితులను ప్రస్తావిస్తూ.. అప్పట్లో ప్రతీ నాలుగైదు రోజులకు రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అల్లర్లు జరిగేవని, కర్ఫ్యూ విధించాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొన్నాయని తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ నడుచుకునే వారు లబ్దిపొందుతారని, అతిక్రమించేవారు నరకానికి వెళతారని సీఎం యోగి హెచ్చరించారు. దేశంపై, సనాతన ధర్మంపై లోపలి నుంచి, బయట నుంచి దాడులు జరుగుతున్నాయని.. కొందరు కుట్రలు పన్నుతుంటే, మరికొందరు ఆ కుట్రలలో భాగంగా తమకు తాముగా అమ్ముడుపోతున్నారని యోగి ఆరోపించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఏపీ అసెంబ్లీలో కొత్త టెక్నాలజీ... సీట్లో కూర్చుంటేనే ఆటెండెన్స్!

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గురువారం నుంచి సరికొత్త టెక్నాలజీ అందుబాటులోకి రానుంది. ఇకపై సభ్యులు తమకు కేటాయించిన సీట్లలో కూర్చుంటేనే వారి హాజరు నమోదవుతుంది. ఈ మేరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత హాజరు విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం వెల్లడించారు. ఈ బడ్జెట్ సమావేశాల నుంచే ఈ విధానం అమల్లోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీలో మీడియాతో మాట్లాడిన అయ్యన్నపాత్రుడు, ఇప్పటివరకు రిజిస్టర్‌లో సంతకాల ద్వారా హాజరు నమోదు చేసే పద్ధతికి స్వస్తి పలుకుతున్నట్లు తెలిపారు. నూతన ఏఐ విధానం ద్వారా సభ్యుల హాజరును మరింత కచ్చితంగా, పారదర్శకంగా నమోదు చేసేందుకు వీలు కలుగుతుందని వివరించారు. పెద్ద కార్పొరేట్ సంస్థల సీఈఓలు సైతం బయోమెట్రిక్ విధానాన్ని వాడుతున్నారని, పార్లమెంట్‌లోనూ ఇలాంటి టెక్నాలజీని తీసుకురావాలని యోచిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా, బడ్జెట్ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగానికి హాజరై వాకౌట్ చేసిన వైసీపీ ఎమ్మెల్యేల గురించి స్పీకర్ సరదాగా ప్రస్తావించారు. "11వ తేదీన 11 మంది వచ్చి 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు" అని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే, 2028 డిసెంబర్ నాటికి అమరావతిలో దేశంలోనే అత్యుత్తమమైన కొత్త అసెంబ్లీ భవనం సిద్ధమవుతుందని స్పీకర్ తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, 300 మందికి పైగా సభ్యులు కూర్చునేలా దీనిని నిర్మిస్తామని ఆయన వివరించారు. ఈ కొత్త విధానంతో సభా కార్యకలాపాల్లో సభ్యుల భాగస్వామ్యం పెరుగుతుందని భావిస్తున్నారు.

## విశాఖలో దివ్యాంగుల క్రీడాకేంద్రం ఏర్పాటుకు సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారశాఖ మంత్రి వీరేంద్రకుమార్‌ను కోరారు. బుధవారం ఇక్కడి పార్లమెంటు భవన్‌లో కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. "దివ్యాంగుల క్రీడాకేంద్రం ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం విశాఖపట్నం జిల్లా బక్కన్నపాలెంలో 22.64 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించింది. 2025 మార్చిలోనే కేంద్ర అధికారులు దాన్ని పరిశీలించారు. రాష్ట్రప్రభుత్వం సహకరిస్తున్నందున.. త్వరగా ఏర్పాటుచేసేందుకు వీలుగా కేంద్రం నుంచి ఆర్థికసాయం, అవసరమైన అనుమతులు మంజూరు చేయాలి" అని శ్రీకృష్ణదేవరాయలు కేంద్రమంత్రికి విజ్ఞప్తిచేశారు.

# వందేమాతరం తర్వాతే జనగణమన

-మొదటిపేజీ తరువాయి

ముందుగా పూర్తి చేయాలి' అని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. వందేమాతరం ఆలపించేటప్పుడు అందరూ లేచి నిల్చోవాలని సూచించింది. అయితే న్యూస్‌రీల్స్, డాక్యుమెంటరీలు, సినిమాల్లో భాగంగా వందేమాతరం ఆలాపన వచ్చినప్పుడు నిల్చోవాల్సిన అవసరం లేదని పేర్కొంది.
పాఠశాలల్లో వందేమాతరంతోనే కార్యకలాపాలను ప్రారంభించాలని కేంద్ర హోంశాఖ సూచించింది.
దేశభక్తితో, మాతృభూమిపై ప్రేమతో, మర్యాదపూర్వకంగా.. సముచిత పద్ధతిలో ఏ కార్యక్రమంలోనైనా వందేమాతరాన్ని ఆలపించొచ్చని, దానిపై అభ్యంతరం ఉండదని స్పష్టం చేసింది.
దేశ గౌరవానికి చిహ్నాలైన జాతీయ గీతం, గేయం ఆలాపన జరుగుతున్నప్పుడు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగించినా, అగౌరవపరిచినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. కొత్త నిబంధనల ప్రకారం, ఇటువంటి చర్యలకు పాల్పడే వారికి గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

# 11వ తేదీ..11 మంది..11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారుగా

-మొదటిపేజీ తరువాయి

సందర్భంగా సభకు హాజరైన వైసీపీ సభ్యులు.. కాసేపటికే నిరసన తెలుపుతూ బయటకు వెళ్లిపోయారు. ఈ ఘటన పై అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు. గవర్నర్‌కు వీడ్కోలు పలికి తిరిగి వచ్చే సమయంలో మీడియా ప్రతినిధులతో సభాపతి మాట్లాడుతూ.. వైసీపీ సభ్యులు 11 వ తేదీన.. 11 మంది ఎమ్మెల్యేలు వచ్చి.. 11 నిమిషాలు మాత్రమే ఉండి సభ నుంచి వెళ్లిపోయారు. అంతకుమించి ఎక్కువ సమయం లేరుగా అని అన్నారు. సభ్యులు సభా సంప్రదాయాలను పాటిస్తే మంచిదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. కేవలం చమత్కారానికే పరిమితం కాకుండా, గౌరవ సభ్యులు సభా సంప్రదాయాలను పాటిస్తే మంచిదని ఈ సందర్భంగా స్పీకర్ సూచించారు. గవర్నర్ ప్రసంగం అనేది రాజ్యాంగబద్ధ మైన ప్రక్రియ అని, దానిని గౌరవించాల్సిన బాధ్యత అందరి పై ఉందని ఆయన గుర్తు చేశారు. కాగా, ఈరోజు అసెంబ్లీ సమావేశాలకు వైఎస్ జగన్ సహా వైసీపీ సభ్యులు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మెడికల్ కాలేజీల్లో పీపీపీ పద్ధతిని రద్దు చేయాలని, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని, వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని నినాదాలు చేశారు.

## వల్లభాపూర్ ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్లాంట్ వితరణ



**ఫిబ్రవరి 11 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండలంలోని సుప్రసన్న సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎంపీపీఎస్ వల్లభాపూర్ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి వాటర్ ప్లాంటుతోపాటు, కుర్చీలు, బెంచీలు, ఫైర్ ఎగ్జిస్టింగ్ సిలెండరులు మేనేజర్ సురేష్ బాబు, మల్లికార్జున్ ఆధ్వర్యంలో వితరణ చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత తెలిపారు. గతంలో పాఠశాలలో ఈ సదుపాయం లేకపోవడంతో బాల బాలికలకు తాగడానికి మంచినీటి సమస్యలు ఎదుర్కొన్నారు. రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అట్టి విషయాన్ని హెచ్.ఏం శ్రీలత సోలార్ ప్లాంట్ యాజమాన్యాన్ని సంప్రదించగా వారు సానుకూలంగా స్పందించి సహాయం అందించగా పాఠశాల హెచ్.ఏం సోలార్ ప్లాంట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ యాదమ్మ, అంగన్వాడి టీచర్ శోభ, లక్ష్మమ్మ, బాలమ్మ, నరసమ్మ, గ్రామస్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్‌లో జగ్గు తండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు ఓటు హక్కు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన గళాన్ని వినిపించడానికి ఓటు హక్కు శక్తివంతమైన సాధనం అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లు, అవసరమైన సిబ్బంది నియామకం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న ఓటర్ల కోసం వీల్‌చైర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

అన్ని వర్గాల ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా త్వరితగతిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## 12 న దేశవ్యాప్త సమ్మెను విజయప్రదం చేయండి

- చేగుంట సర్పంచ్, ఎమ్మార్వోలకు సమ్మె నోటీసు అందజేత, హమాలీ సంఘం



**ఫిబ్రవరి 11 ( సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండల కేంద్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపులో భాగంగా 2026 ఫిబ్రవరి 12న నిర్వహించనున్న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు చేగుంట హమాలీ సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ మేరకు బుధవారం చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్ కు మరియు ఎమ్మార్వో శివప్రసాద్ కు హమాలీ సంఘం నాయకులు సమ్మె నోటీసులను అందజేశారు.

ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ సవరణ చట్టం 2025ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారెంటీ కల్పిస్తున్న ఉపాధి హామీ (వీ+బీ=జు+ూ) చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని వారు కోరారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947, సెక్షన్ 22(1) ప్రకారం ఈ సమ్మె నోటీసు ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

రేపు (గురువారం) జరగనున్న ఈ సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని షాపులు, షోరూంలు మరియు అన్ని రకాల వాణిజ్య సంస్థల యజమానులు తమ సంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేసి కార్మిక వర్గానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు దుర్గి నర్సింలు, కార్యదర్శి సోమ వెంకటేష్, నాయకులు మురాడి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సికె న్యూస్ కథనానికి స్పందన

- సమస్యను పరిష్కరించిన సిబ్బంది




**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 11 2026:** ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి లీకేజీ సమస్యపై సికె న్యూస్‌లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. కాలనీలో వృథాగా పారిపోతున్న నీటి సమస్యను గుర్తించిన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మరమ్మత్తు పనులు చేపట్టారు.

లీకేజీ కారణంగా రోడ్డుపై నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించి పైపులను సరిచేసే చర్యలు చేపట్టారు. దీంతో కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోయాయి. సమస్యను పరిష్కరించడంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన సికె న్యూస్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..



**ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి.**
**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి,11,** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలం డివిజన్ కేంద్రం లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి కొప్పుల రవీందర్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 129 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక చట్టాలు హక్కులను హరించారని ఆయన ఆరోపించారు. దీంతో కనీస వేతన చట్టం,సామాజిక భద్రత,సమ్మె చేసుకునే హక్కు,సంఘం పెట్టే హక్కు లేకుండా పోతుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చి వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తుందని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించాలని రైతు వ్యతిరేక చట్టాలు దొడ్డి దారిన తీసుకరావడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ఇది కార్మిక వర్గానికి భారత దేశ ప్రజలకి తీరని నష్టమని అన్నారు.ఈ నెల 12న దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్ని గంటలు పని ఉండాలో ఎప్పుడు విరామం ఉండాలో ఎంత స్పీడ్ ఓవర్ టైం ఉండాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు మే డే స్ఫూర్తి పోరాడి సాధించుకున 8 గంటల పని దినం యొక్క పోరాట స్ఫూర్తి వీటిని కార్మిక వర్గానికి తెలియకుండా చేసే ప్రయత్నాలకు పూనుకున్నారని మన రాష్ట్రంతో పాటు ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో పని దినాన్ని 10 గంటలకు స్పీడ్ ఓవర్ టైమ్స్ ను 12 గంటలకు పెంచుతూ చట్ట సవరణలు చేశారు ఈ లేబర్ కోర్టులో ఈఎస్ఐ పిఎఫ్ గ్రాటివిటీ పెన్షన్ మరియు ప్రస్తుత ప్రయోజనాలు వంటి అన్ని ప్రయోజనాలను మింగేస్తుంది. ఇవి అమలు అయితే అధిక శాతం కార్మికులకు చట్టపరంగా సామాజిక భద్రత పరిధి నుండి ఇంటి వేయబడతారు లేబర్ కోర్ల వల్ల ఆ సంఘటితరంగా కార్మికులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయని వెల్ఫేర్ బోర్డులో పేర్కొన్న పథకాలు ఎలా లభిస్తాయి అనే అంశంలోనే లేబర్ కోర్సులో నిర్దిష్టమైన ప్రస్తావన లేదు అలాగే అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి వివో ఏ ఆర్ పి ఉపాధి హామీ నేషనల్ హెల్త్ మిషన్ కార్మికులకు లాంటి స్కీంలతో పనిచేస్తున్న వారిని కనీసం కార్మికులకు కూడా గుర్తించటం లేదు. కార్పొరేట్ యజమానులు కార్మికుల శ్రమను దేశ సంపదను యదేచ్ఛగా దోచుకునేందుకు బానిసత్వంలోకి నెట్ ఎందుకు ఈ 4 లేబర్ కోడ్ లు దోహదం చేస్తాయి.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ అజయ్ సందీప్ అరుణ్ సైజులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెతో కార్మిక ఐక్యత సత్తా చాటాలి......!




- సిఐటియు జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి...
- అఖిలపక్ష కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),ఫిబ్రవరి 11,** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక కర్షక ఐక్యత సత్త చాటే విధంగా ప్రతి కార్మికుడు నేడు జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎంబి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చందర్రావు భవనంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చికాగో నగరంలో జరిగిన వీరోచిత పోరాటంతో కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మోది కాలరాస్తు 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. చేసే పనికి భద్రత లేకపోగా సమాన పనికి సమాన వేతనం కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులను వంచిస్తున్న మోదీ సర్కార్ కి బుద్ధి రావాలంటే అన్ని కార్మిక సంఘాలు ఒకతాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. నేడు జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని కార్మిక ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల నుండి కార్మిక మహా ప్రదర్శన ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ మహా ప్రదర్శనలో కార్మిక సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పట్టణవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు షాప్ గుమస్తాల సంఘం ఫుట్పాత్ వర్కర్ల సంఘం ప్రభుత్వ ప్రవేట్ అసంఘటిత కార్మికుల సభ్యులు స్కీం వర్కర్లు ఈ సమ్మెలో విధిగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోదీకి బుద్ధి రావాలంటే వ్యవసాయ కార్మికులు సైతం పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు సీనియర్ నాయకులు నకిరేకంటి నాగరాజు అధ్యక్షత వహించగా ఎర్రం శెట్టి వెంకట రామారావు కొలగాని రమేష్ అంబోజిరత్నం ఏఐటీయూసీ నాయకులు సాధన పల్లి సతీష్ ఏడుకొండలు ప్రజాపంద మాస్ లైన్ నాయకులు కచ్చేలా కల్పన మునిగేల శివప్రసాద్ వీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు ప్రేమ్ కుమార్ ఐఎన్టియుసి నాయకులు సింగు తదితరులు పాల్గొన్నారు

## ఖాళీ షాపులకు ఊపిరి పోసే ప్రయత్నం

- ఏన్కూరు మార్కెట్ కాంప్లెక్స్ అద్దె రేట్లు తగ్గింపుపై పరిశీలన
- ఏన్కూరు మార్కెట్‌కు డీఎంఓ సందర్శన వ్యాపారుల సమస్యలపై చర్చ



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 11 2026:** గతంలో మార్కెట్ కాంప్లెక్స్‌లో అద్దె రేట్లు రూ.5,126గా ఉండగా, ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వ్యాపారస్తులకు ఆ రేట్లు అధికంగా ఉండటంతో షాపులను తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో సమస్య నెలకొంది. ఈ నేపథ్యంలో ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ లచ్చి రామ్ నాయక్ అద్దె రేట్లు తగ్గించాలని డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్ (డీఎంఓ)కు లేఖ రాసిన విషయం తెలిసిందే.

ఈ మేరకు డీఎంఓ అలీమ్ బుధవారం ఏన్కూరు వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న మార్కెట్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు. కాంప్లెక్స్‌లోని దుకాణాల పరిస్థితి, ఖాళీగా ఉన్న షాపులు, వ్యాపార కార్యకలాపాల స్థితిగతులను పరిశీలిస్తూ అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా డీఎంఓ అలీమ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రూ.5,126 అద్దె రేటు వ్యాపారస్తులకు భారంగా మారిందని తెలిపారు. వ్యాపారులకు అనుకూలంగా ఉండేలా అద్దెను రూ.3,000 నుండి రూ.3,500 వరకు తగ్గించే విషయాన్ని వరంగల్ జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకునేలా లేఖ పంపిస్తానని చెప్పారు. రేట్లు తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం మార్కెట్‌లోని రికార్డులను పరిశీలించిన డీఎంఓ, వ్యాపారస్తులతో మాట్లాడి తమ సమస్యలను వివరించాలని సూచించారు. అలాగే మార్కెట్‌లో పారదర్శకంగా వ్యాపారాలు కొనసాగించేందుకు తక్ పట్టీలు (లావాదేవీ రికార్డులు) తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.

మార్కెట్ కాంప్లెక్స్ అద్దె రేట్లు తగ్గితే స్థానికంగా మరిన్ని వ్యాపారాలు ప్రారంభమవడంతో పాటు మార్కెట్ కార్యకలాపాలు చురుకుగా మారే అవకాశముందని వ్యాపారస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## భారత ఓడరేవులు( పోర్టల్ ) ఉద్యోగ ఫలితాల్లో సత్త సాటిన తెలంగాణ యువకుడు

**సివిల్ ఇంజనీరింగ్ లో జాతీయస్థాయిలో 5వ ర్యాంక్**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ రైల్వే కాలనీకి చెందిన షేక్ సలీం బుధవారం వెలువడిన జాతీయ ఓడరేవులు( పోర్టల్ ) సివిల్ ఇంజనీరింగ్ ఫలితాలలో (ను చీూ ఖూ 525007943) 160 మార్కులకు గాను 146.25 మార్కులు సాధించి జాతీయస్థాయిలో ఐదవ ర్యాంక్ ను కైవసం చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా సివిల్ ఇంజనీరింగ్ అర్హత కలిగిన 14 పోస్టులు వెలువడిగా వీటిలో 9 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు ఉండగా 5 అసిస్టెంట్ మేనేజర్ ( ఇన్ఫ్రాస్ట్రక్చర్ & ఫెసిలిటీస్ ) పోస్టులు ఉన్నాయి. వీటిలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు అర్హత సాధించాడు. ఈ నియామక పరీక్ష 2025 డిసెంబర్ 2వ తేదీన నిర్వహించారు

నాగులవంచ రైల్వే కాలనీలో 2002 జనవరి 2 తేదీన జన్మించిన సలీం 1 నుండి 10వ తరగతి వరకు ఖమ్మంలోనే కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్మీడియట్ న్యూ విజన్ కళాశాల విద్యను అభ్యసించి 2020 ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి తెలంగాణలో ఐదో ర్యాంకు సాధించాడు.ఎన్ఐటి వరంగల్ నందు 2024 లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో బీటెక్ పూర్తి చేశారు.

సివిల్ ఇంజనీరింగ్ లో ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్(×జూ) సాధించడమే తన లక్ష్యమని తెలిపారు. ఇతని తండ్రి నాగుల్ మీరా ఖమ్మంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మామిళ్ళగూడెం నందు ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్నాడు.జాతీయస్థాయిలో తమ గ్రామానికి చెందిన యువకుడు విజయం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు



# సమ్మక్కసారలమ్మ 2026 మహాజాతరలో రాధ టి ఎం టి స్టీల్ చేసిన సేవలకు ఘన సన్మానం




సి కె న్యూస్ ప్రతినిధి :శ్రీ శ్రీ శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర2026 సందర్భంగా రాధ టి ఎం టి కంపెనీ చైర్మన్ సునీల్ సరాఫ్ ,సుమన్ సారఫ్, ఎమ్ డి అక్షతు సరాఫ్ ఆదేశాల మేరకు కంపెనీ ప్రతినిధులు 9 రోజుల పాటు రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతరంగా లక్షలాది మంది భక్తులకు రాధ టి ఎం టి రైనో 600 కు పైగా మరియు గంగిశెట్టి సత్యనారాయణ సిమెంట్ మర్చంట్ ములుగు వారి ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గాను ములుగు జిల్లా పోలీసు శాఖ వారు రాధ టి ఎం టి సంస్థను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో, రాధ టి ఎం టి సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోదుగు వెంకటేష్ గారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

మహాజాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తాగునీటి కొరత లేకుండా రాధ టి ఎం టి సంస్థ బాధ్యతాయుతంగా చేపట్టిన సేవలు ప్రశంసనీయమని జిల్లా పోలీసు అధికారులు పేర్కొన్నారు. సామాజిక సేవలో భాగంగా రాధ టి ఎం టి సంస్థ అందిస్తున్న సహకారం ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోందని వారు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాధ టి ఎం టి ప్రతినిధులు, తమ సేవలను గుర్తించి సన్మానం చేసిన ములుగు జిల్లా పోలీసు శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా భక్తుల సేవలో ముందుండి పనిచేస్తామని వారు తెలిపారు, వారి యొక్క రాధ టీ ఎం టి రైనో 600 కు పైగా స్టీల్ దేశ వ్యాప్తంగా వినియోగిస్తున్నారని,అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా కంపెనీ కి ఉండాలని,అలాగే రాధ టీ ఎం టి రైనో 600 కు పైగా స్టీల్ ను ప్రజలు మరింత ఆదరించాలని కోరుకున్నారు

## గుణదల లూర్దు మేరీ మాత ఉత్సవాల్లో పాల్గొన్నా జగనాధపురం గ్రామ వాసులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. విజయవాడలోని గుణదల లూర్ధు మేరీ మత ఉత్సవాల్లో చివరి జగన్నాధపురం గ్రామానికి చెందిన ఆర్.సి.యం చర్చి సంఘ సభ్యులు పాలుగోన్నారు. ఈ కార్యక్రమంలో... వార్డు సభ్యులు కాశీమల శ్రావణ్, విజయ్ కుమార్, అశోక్, ప్రేమ చందు,చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలురు సురేష్ కు నివాళులర్పించిన చింతకాని మండల నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రొద్దుటూరు లో తుమ్ములురు సురేష్ కు నివాళులు అర్పించిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్, చింతకాని మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్...

ఈ యొక్క కార్యక్రమం లో జానిమియా, బండి రమణ, నారపోగు రామకృష్ణ,వెన్నెబోయిన సురేందర్, లగడపాటి సాయి పెంట్యాల ఉస్సేన్ చౌదరి, మరియు తదితరులు పాల్గొనటం జరిగింది.

## నాగిలిగొండ గ్రామంలో పశు వైద్య శిబిరం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని : మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్యాధికారి రూప కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతులకు పశు పోషణ గురించి అయన వివరించారు. అనంతరం పశువులకు నత్తల నివారణ కోసం ఇంజక్షన్లు వేశారు. 42 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏపూరి పద్మ, ఉప సర్పంచ్ చాట్ల శ్యామల,మండల పశు వైద్యాధికారి రాంజీ, సిబ్బంది నవీన్ కుమార్, రజిని, మాజీ ఎంపీటీసీ సభ్యులు పదిమల వెంకట నరసయ్య, గ్రామ పెద్దలు ఎస్కే హుస్సేన్ చాట్ల రమేష్,గోపాల్ మిత్ర సభ్యులు, రైతులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి నూతన కమిషనర్ గా వినయ్ కృష్ణారెడ్డి పదవి బాధ్యతలు



సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వినయ్ కృష్ణారెడ్డి గారికి శుభాకాంక్షలు. తెలియజేస్తూ షాలువ కప్పి సత్కరించి స్వాగతం పలికిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మల్కాజ్గిరి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు

## రోడ్డుకు ఇరువైపుల చెట్లను తొలగించిన ఉప సర్పంచ్

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం రాఘవపురం గ్రామపంచాయతీ...

వెంకటాయపాలెం, చింతకాని వెళ్లే మెయిన్ రోడ్డు రాఘవాపురం దాటాక రోడ్డుపైన చెట్టు పడిపోవడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు ఇబ్బందులు గమనించి రాఘవపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జెసిబి తో చెట్టుని తొలగించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉపసర్పంచ్ అబ్బూరి మహేష్, వార్డు సభ్యులు కాంపెల్లి రమేష్, వడ్డే వీర కృష్ణ పాల్గొన్నారు



## తాగునీటి సమస్యను తీర్చిన సర్పంచ్ లూసి



### ముచ్చర్లలో మిషన్ భగీరథ పైప్లైన్లకు మరమ్మతులు

సికే న్యూస్ ప్రతినిధి:కామేపల్లి: వేసవిలో గ్రామస్థులకు తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు జాగ్రత్తగా ముచ్చర్ల గ్రామ పంచాయతీ పరిధిలో పైపైన్ల మరమ్మతు పనులు చేపట్టారు. సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి స్వయంగా పర్యవేక్షించి, లీకేజీలను అరికట్టేలా బుధవారం పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## స్ట్రాంగ్ రూములకు మూడంచల భద్రత -13న ఓట్ల లెక్కింపు..




ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు ఐపీఎస్..

ఇబ్రహీంపట్నం, సి కే న్యూస్ ప్రతినిధి.

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూముల్లో మూడంచల భద్రత ఏర్పాటు చేస్తామని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు ఐపీఎస్ తెలిపారు. 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 14, 15, 16 వార్డుల పోలింగ్ కేంద్రాలు, సీతారాంపేట 7వ వార్డు పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 69 శాతం పోలింగ్ నమోదైందని, చివరి అరగంటలో మరింతగా ఓటర్లు తరలివచ్చి మొత్తం 80 శాతం వరకు పోలింగ్ నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఆరు మున్సిపాలిటీలకు చెందిన బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ సెంటర్కు తరలించి, అదనపు సీఆర్పీఎఫ్ బలగాలు, మల్కాజ్గిరి కమిషనరేట్ పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూముల్లో భద్రపరుస్తామని చెప్పారు. ఈ నెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతామని వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలకు తొలిసారిగా ఓటు హక్కు కల్పించిన దేశం భారతదేశమని, వ్యక్తి స్వేచ్ఛకు ప్రతీక అయిన ఓటును రాజ్యాంగం సూచించిన విధంగా వినియోగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగా ఓటు హక్కు పొందిన యువతతో పాటు వృద్ధులు కూడా పెద్దఎత్తున పాల్గొని ఓటు వేయడం సంతోషకరమని సీపీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భనలో డిసిపి కె. నారాయణరెడ్డి ఐపీఎస్, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 న జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభ ను జయప్రదం చేయండి.గండారపు రామారావు



సి కే న్యూస్. చింతకాని ప్రతినిధి.ఖమ్మం నగరంలో ఈ నెల 14 న మంచికంటి ఫంక్షన్ హాల్లో జరిగే తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం (= వీ్రా ఔ ూా ు ూా) జిల్లా మహసభను జయప్రదం చేయాలని = వీ్రా ఔూా ూా జిల్లా ప్రచార కార్యదర్శి గండారపు రామారావు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు . ఈ సందర్భంగా చింతకాని లో జరిగిన సమావేశంలో గండారపు రామారావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల కు అందుబాటులో ఉంటు తెలిసిన వరకు వైద్య సేవలు అందిస్తున్న , ఆర్ఎంపీ వైద్యుల పై దాడులు ఆపు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర నాయకులు , వివిధ రంగాల వారు హజరౌతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న =వీ్రా వైద్యులు , పట్టణంలో పనిచేస్తున్న = వీ్రా వైద్యులు సకాలంలో హాజరై , ఈ మహసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాల రామారావు, మండల ప్రధాన కార్యదర్శి వడ్డేబోయిన శ్రీనివాస్ రావు ,ఆయా గ్రామాల ఆర్ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.,

## దేవునూరు గ్రామంలో. ఉచిత కంటి పరీక్షలు. ఆపరేషన్.





సి కె న్యూస్ ఫిబ్రవరి 11 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని దేవునూర్ గ్రామ సర్పంచ్ హింగే రవీందర్. వారికి మర్రిపల్లి రమేష్ శాలువా కప్పి కార్యక్రమము నిర్వహించారు. కార్యదర్శి శ్రీనివాస్. సహాయకుడు మర్రిపల్లి రమేష్. డాక్టర్ చింత రవి.ఆధ్వర్యంలో కారోబార్ వాజిద్.

హైదరాబాద్ సాధురం. ఎల్ సి హెచ్. కంటి హాస్పిటల్.చైర్మన్ హరీష్ సహాని. సి ఓ ఎండి. ఎ.ఎండి.హబ్రా. డాక్టర్.హేమా. శీలావతి.డాక్టర్.సుకృత్ ప్రసాద్.డాక్టర్. హిషా. ఆధ్వర్యంలో నిర్వహించారు.కంటి పరీక్షలు. చేసిన పి ఆర్ ఓ యాదగిరి. భగవాన్.సౌమిక్. సాధురం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓటి టెక్నీషియన్ మర్రిపల్లి రమేష. ఇతను గ్రామ ప్రజలకు సేవా కార్యక్రమము కంటి ఆపరేషన్ ఉచితంగా చేపించి బస్సులో తీసుకువెళ్లి తిరిగి ఇంటికి తీసుకొస్తారు. ఈ కార్యక్రమము ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి చేయిస్తుంటారు. క్యాంపు నిర్వహించిన వారికి భోజనం. సదుపాయం అందించినవారు. మర్రిపల్లి రాములు.మర్రిపల్లి రమేష్ వారికి కంటి ఆపరేషన్ చేయించుకున్న వారు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా దోమల మందు కొట్టిస్తున్న గ్రామ సర్పంచ్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలోని చిన్న మండవ గ్రామంలో గురువారం రాత్రి 7 గంటలకు సర్పంచ్ రామచంద్రరావు ఆధ్వర్యంలో వీధుల వారీగా దోమల మందు ఫాగింగ్ మిషన్ ద్వారా స్ప్రే చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తంగిరాల మాధవి వార్డ్ మెంబర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసిన ఎమ్మెల్యేలు**



**అమరావతి, సికే న్యూస్ ప్రతినిధి::** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పలువురు శాసన సభ్యులు, గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, శాసన మండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కలిశారు. తమ నియోజకవర్గాల పరిధి లోని గ్రామాల్లో పల్లె పండగ 2.0, సాస్కీ నిధులతో రోడ్లు, డ్రెయిన్లతోపాటు జేజేఎం నిధులతో రక్షిత మంచినీటి పథకాల పనులు, పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం శాసనసభలో జరిగిన ఎన్డీఏ ఎల్పీ భేటీ అనంతరం వీరంతా పవన్ కళ్యాణ్ ని కలిశారు. కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వర రావు, ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు, అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు, మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తదితరులు ఉప ముఖ్యమంత్రి ని కలసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా తమ నియోజకవర్గాల పరిధిలో పలు సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. శ్రీకాళహస్తిలో జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ బొజ్జల సుధీర్ రెడ్డి ఆహ్వానపత్రిక అందజేశారు.

## రైతు బజార్ ఆరోపణల పై విచారణ యార్లగడ్డ



**గన్నవరం, సికే న్యూస్ ప్రతినిధి:** రైతు బజార్ లో అవినీతి జరుగుతుందంటూ వచ్చిన ఆరోపణల పై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. గన్నవరం రైతు బజార్ లో దుకాణాల కేటాయింపులో అవినీతికి పాల్పడుతున్నట్లు, టమాట, దుంపల విక్రయాలు ఓ వ్యక్తి కనుసన్నల్లో జరుగుతున్నట్లు కొన్ని చానళ్లలో కథనం ప్రసారమైంది. సదరు ఛానల్ లో వచ్చిన కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ రైతు బజార్ లో జరుగుతున్న కార్యకలాపాల పై ఆరా తీశారు. దుంపల విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నాయా లేదా అని అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. సదరు ఛానల్లో వచ్చిన ఆరోపణల పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని, అక్రమాలున్నట్లు తేలితే బాద్యుల పై తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. రైతులు, వినియోగదారుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన రైతు బజార్లలో అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గన్నవరం నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు చోటు లేదని, అక్రమాలను ఎట్టి పరిస్థితులను సహించేది లేదని యార్లగడ్డ హెచ్చరించారు. గన్నవరం రైతు బజార్ నిర్వహణలో ఏవైనా లోటుపాట్లు ఉంటే పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# నేడు పారిశుద్ధ్య కార్మికుల సమ్మె.

- నివాసితులు వ్యర్థాలు బహిరంగ ప్రదేశాలలో వేయరాదు.
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.



**విశాఖపట్నం, సికే న్యూస్ ప్రతినిధి** ఫిబ్రవరి 12 వ తేదీన అనగా నేడు గురువారం దేశవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నందున మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధి లోని ప్రజలు తమ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయరాదని బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ నగర ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. జీవీఎంసీ పరిధిలోని పారిశుధ్ధ్య కార్మికులు ఫిబ్రవరి 12 అనగా గురువారం సమ్మెలో పాల్గొంటున్న కారణంగా విధులకు హాజరు కానందున ఆరోజు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయరాదని, మరుచటి రోజు అనగా ఫిబ్రవరి 13 శుక్రవారం తమ వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు లేదా క్లాప్ వాహనాలకు వ్యర్థాలను అందించగలరని జీవీఎంసీ కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అమెరికా ఉత్పత్తుల జాబితా నుంచి పప్పుధాన్యాల తొలగింపు




**సికే న్యూస్ ప్రతినిధి:** మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో భాగంగా భారత్ పై సుంకాలను తగ్గించే లేదా తొలగించే క్రమంలో అమెరికా ఉత్పత్తుల జాబితా నుంచి పప్పుధాన్యాలను శ్వేతసౌధం తొలిగించింది. అలాగే భారత్ కు సంబంధించిన ఒక కీలక పదాన్ని కూడా మార్చింది. ఈ మేరకు తాత్కాలిక వాణిజ్య ఒప్పందం పై సవరించిన ఫాక్ట్ షీట్ ను విడుదల చేసింది. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంలో ఉండనున్న కీలక వివరాలతో వైట్‌హౌస్ సోమవారం అర్ధరాత్రి ఒక ఫ్యాక్ట్ షీట్ ను విడుదల చేసింది. అందులో భారత్ కొన్ని రకాల పప్పుధాన్యాల పై సుంకాలను తగ్గిస్తుందని శ్వేతసౌధం పేర్కొంది. ఆ తర్వాత మంగళవారం విడుదల చేసిన సవరించిన నివేదికలో ప్రస్తావనను తొలగించింది. నట్స్, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి జాబితా నుంచి పప్పుధాన్యాలను తొలగించింది. అలాగే గతంలో భారత్ అమెరికన్ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉంది అని పేర్కొంది. తాజాగా నివేదికలో కట్టబడి బదులుగా కొనుగోలు చేసే ఉద్దేశంతో అన్నట్లుగా మార్పులు చేసింది. మధ్య తరహా పరిశ్రమలకు ఎటువంటి నష్టం ఉండదు. అమెరికాకు చెందిన పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులు, డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్స్, జొన్నలు, డ్రై ఫ్రూట్స్, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి వాటి పై భారత్ సుంకాలను తగ్గించనుందని పేర్కొంది. రాబోయే ఐదేళ్లలో సుమారు 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ ఇంధనం, ఐటీ, బొగ్గు, ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని భారత్ భావిస్తోందని తెలిపింది. గత వారం వెలువడిన ఉమ్మడి ప్రకటనలో కూడా పప్పుధాన్యాల ప్రస్తావన లేదు. వైట్ హౌస్ తన తాజా సవరణ ద్వారా ఆ ప్రకటనకు అనుగుణంగా మార్పులు చేసినట్లు కనిపిస్తోంది. మన దేశానికి అగ్రరాజ్యం ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తుల పై సుంకాలను తగ్గించేందుకు మొదట నుంచే భారత్ అంగీకరించడం లేదు. అమెరికాతో ట్రేడ్ డీల్ వల్ల భారత రైతులకు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎటువంటి నష్టం ఉండదని ఇటీవల కేంద్ర వాణిజ్య శాఖమంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఫ్యాక్ట్‌షీట్‌లో సవరణలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్ ఎప్పుడూ స్పష్టమైన దృక్పథం తోనే ఒప్పందాలు కుదుర్చుకుంటుంది. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల జీవనోపాధికి హాని కలిగించే ఏ రంగాన్నైనా తెరిచే ప్రసక్తే లేదు.

# ఏపీలో కొత్తగా మూడు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రెండు స్టేషన్‌లలో హాల్ట్..



- ఏపీకి సంబంధించి రైల్వేమంత్రికి రిక్వెస్ట్‌లు
- కొత్తగా రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని కోరిన ఎంపీ
- రైల్వే ప్రాజెక్టుల పై కూడా వినతులు
- వందే భారత్ కు కూడా స్టాప్!

**సికే న్యూస్ ప్రతినిధి**ఏపీలో మరికొన్ని రైళ్లకు హాల్ట్ సౌకర్యం కల్పించేలా రైల్వేమంత్రిని ఎంపీ ఎంపీ శ్రీ భరత్ కోరారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ విస్తరణతో పాటుగా మూడు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కోరారు. అలాగే వందేభారత్ రైళ్లకు దువ్వాడలో హాల్ట్ కల్పించేలా అనుమతి ఇవ్వాలని రిక్వెస్ట్చేశారు. ఈ మేరకు రైల్వేమంత్రికి వినతిపత్రం అందజేశారు. ఆర్వోబీలు, ఆర్‌యూబీలు కూడా నిర్మించాలని కోరారు. ప్రకాశం, పల్నాడుజిల్లాలకు సంబంధించి కొన్ని కొన్ని అంశాల పై ఎంపీలు రిక్వెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎంపీలు రాష్ట్రానికి సంబంధించిన నేషనల్ హైవేలు, రైల్వేకు సంబంధించిన ప్రాజెక్టుల పై కేంద్రానికి వినతులు చేస్తున్నారు. ఇటీవల పలువురు ఎంపీలు వారి నియోజకవర్గాల్లో రైళ్లు ఆగేలా రిక్వెస్ట్ చేసి హాల్ట్‌లు సాధించారు. తాజాగా మరికొన్ని రైళ్లక సంబంధించి రైళ్లను ఆపాలంటూ ఎంపీలు రిక్వెస్ట్ చేశారు. విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిశారు. విశాఖపట్నం మీదుగా నడిచే రైళ్లకు సంబంధించిన ఎమర్జెన్సీ కోటాను పెంచాలని రిక్వెస్ట్ చేశారు. అలాగే విశాఖపట్నంలో రైల్వేజోన్ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని కోరారు. విశాఖపట్నం మీదుగా నడిచే వందే భారత్ రైళ్లకు దువ్వాడ రైల్వే స్టేషన్‌లో హాల్ట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రశాంతి, రాయగడ ఎక్స్‌ప్రెస్‌లు, కోర్బా- విశాఖపట్నం రైళ్లకు కొత్తవలస రైల్వేస్టేషన్‌లో హాల్టు సౌకర్య కల్పించాలన్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను మరింత విస్తరించాలన్నారు. మరికొన్ని రిక్వెస్ట్‌లు కూడా చేశారు. బుధవారం పార్లమెంట్ కార్యాలయంలో గౌరవనీయ కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ ని ఎంపీ శ్రీ భరత్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రైల్వే స్టేషన్ విస్తరణను వేగవంతం చేయడం, అలాగే రైల్వే జోన్‌కు సంబంధించిన తాత్కాలిక కార్యాలయాన్ని ప్రారంభించడం పై అంశాల పై చర్చించాము అని భరత్ తెలిపారు. విశాఖపట్నానికి సంబంధించిన కీలక రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాను. హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, చెన్నై, విజయవాడ వంటి అధిక డిమాండ్ ఉన్న మార్గాల్లో రైళ్ల కొరత ఉందని తెలియజేస్తూ, ఆయా మార్గాల్లో కొత్త వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రారంభించాలని కోరానన్నారు. అదే విధంగా కొత్తవలస, దువ్వాడ స్టేషన్లలో రైళ్లకు నిలుపుదల కల్పించాలనీ, విశాఖపట్నం మీదుగా ప్రయాణించే రైళ్లకు అత్యవసర కోటాను పెంచాలనీ, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో పలు ఆర్యుబి లు, ఆర్వోబి ల నిర్మాణం చేపట్టాలని కూడా ఆయనను అభ్యర్థించాను అంటూ ఎంపీ పోస్ట్ చేశారు. పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని రైతులు, ఎగుమతిదారులు, వ్యాపారులు, విద్యార్థులు, ప్రజల కోసం రైల్వే వ్యవస్థలో చేపట్టాల్సిన పలు ప్రగతి అంశాల పై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని..ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తో కలసి భేటీ కావడం జరిగింది. ఈ మేరకు వినతులు సమర్పించడం జరిగింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల నుండి ప్రకాశం జిల్లా దర్శి, అద్దంకి, ఒంగోలు మార్గంగా రామాయపట్నం పోర్ట్ వరకు కొత్త రైల్వే లైన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాము. వ్యవసాయాధారిత ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఎగుమతులకు అనుకూల మైన పంటలు, అనుబంధ ఉత్పత్తులు పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతున్నాయని, ప్రతిపాదిత రైల్వే లైన్ అమలులోకి వస్తే రామాయపట్నం పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతం అవడంతో పాటు, ప్రయాణికుల రాకపోకలకు కూడా సౌకర్యం కలుగుతుందని, చెన్నైసికింద్రాబాద్ మధ్య రైల్వే దూరం తగ్గి ప్రాంతీయ అనుసంధానం మెరుగుపడుతుందని వివరించాము అన్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు. నడికుడిశ్రీకాళహస్తి కొత్త రైల్వే మార్గంలో సికింద్రాబాద్ నుండి వయా నడికుడి మీదగా కనిగిరి వరకు ప్రయాణికుల సౌకర్యార్థం డెమూ రైలు సర్వీసును ప్రారంభించాలని విజ్ఞప్తి చేశాము. ప్రస్తుతం సికింద్రాబాద్కనిగిరి మధ్య నేరుగా రైలు లేకపోవడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, దైనందిన ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించాము. నడికుడిశ్రీకాళహస్తి రైల్వే మార్గం ప్రారంభమైనప్పటికీ, పూర్తి విద్యుదీకరణ ఇంకా జరగలేదని, ఈ నేపథ్యంలో డెమూ రైల్ సర్వీస్ ప్రారంభించడం తక్షణ పరిష్కారమని, విద్యుదీకరణ పూర్తయ్యాక ఇదే సర్వీసును మెము రైల్ సర్వీస్ గా అప్‌గ్రేడ్ చేయవచ్చని తెలియజేస్తూ వీటి పై తక్షణమే చొరవ చూపాలని మంత్రి కి విజ్ఞప్తి చేశాము అని పోస్ట్ చేశారు.

# జిల్లాలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి కలెక్టరు విజయ కృష్ణన్




**అనకాపల్లి, సికే న్యూస్ ప్రతినిధి**జిల్లాలో మంజూరు చేసిన అన్ని అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరు కార్యాలయం నుండి మండల అభివృద్ది అదికారులు, ఇంజనీరింగు అధికారులు, విద్యుత్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, క్రీడాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పనులు ప్రస్తుత పరిస్థిని సమీక్షించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరు చేసిన నిర్మాణ పనులన్నింటిని వెంటనే పూర్తిచేయాలని, నిధులు మురిగిపోయినట్లయిన సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి మండలానికి 5 గ్రామాలను ఒడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని నిర్దేశం చేయడం జరగిందని, ఆ గ్రామాలలో సోక్ పిట్స్, మేజిక్ డ్రయిన్స్ తదితర నిర్మాణాలన్నింటిని పూర్తిచేయాలని తెలిపారు. పాఠశాలలలో, వసతిగృహాలలో జీరో వేస్ట్ మేనేజ్మెటు అమలు చేయాలని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వీధికుక్కలు సంతతి పెరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి మునిసిపాలిటీ, మండలంలో వీధి కుక్కలకు షెల్టర్లు ఏర్పాటు చేసి మార్చినాటికల్లా జిల్లాలో గల అన్ని వీధికుక్కలకు స్టెరిలైజేషను ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో 65 శాతం గా గల అక్షరాస్యత శాతం పెంచుటకు అక్షర ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని, జిల్లాలో వయోజన విద్య సెంటర్లకు వస్తున్న 91 వేలమంది వచ్చేనెలలో జరిగే పరీక్షలకు హాజరై ఉత్తీర్ణులయ్యేటట్లు వారికి చదువు చెప్పాలని తెలిపారు. మండల అధికారులు, సచివాలయ సిబ్బంది వయోజనవిద్య సెంటర్లను సందర్శించి వారికి అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఎస్.సి.,ఎస్.టి. కుటుంబాలకు అందిస్తున్న ఉచిత సోలారు విద్యుత్ ఏర్పాటు పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా పి.ఎం.సూర్యఘర్ పథకాన్ని ప్రతి విద్యుత్ వినియోగదారుడు వినియోగించు కొనేలా అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ అదికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లాపరిషత్ డిప్యూటీ సిఇఒ, డుమా,ఇంజనీరింగు,విద్యుత్ శాఖ అధికారులు, మండల అభివృద్ది అధికారులు పాల్గొన్నారు.


జారీః జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, అనకాపల్లి

## హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ నుంచి మరో కొత్త స్కీమ్




దేశంలోని దిగ్గజ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ మరో కొత్త స్కీమ్ తీసుకొచ్చింది. చాలా తక్కువ పెట్టుబడితోనే మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. అదే హెచ్‌డీఎఫ్‌సీ నిఫ్టీ ఇండియా కన్సంప్షన్ ఇండెక్స్ ఫండ్. భారత దేశ దీర్ఘకాల వినియోగ వృద్ధి నుంచి ప్రయోజనం పొందే కంపెనీల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా పెట్టుబడిదారులకు లాభాలు అందించడమే లక్ష్యంగా ఈ న్యూ ఫండ్ ఆఫర్ డిజైన్ చేసినట్లు హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ తెలిపింది. మరి ఈ కొత్త స్కీమ్ గురించిన వివరాలు తెలుసుకుందాం. హెచ్‌డీఎఫ్‌సీ నిఫ్టీ ఇండియా కన్సంప్షన్ ఇండెక్స్ ఫండ్ న్యూ ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 4, 2026 రోజునే ప్రారంభమైంది. ఈ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 13, 2026 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ స్కీమ్ బెంచ్ మార్కెట్ ఇండెక్స్ నిఫ్టీ ఇండియా కన్సంప్షన్ ఇండెక్స్ గా ఉంటాయి. దేశీయ వినియోగంపై ఆధారపడే కంపెనీలను అనుసరిస్తూ లాభాలు అందుకోవడమే ఈ స్కీమ్ ప్రధాన లక్ష్యం. ఈ ఇండెక్స్‌లో ఎఫ్ఎంసీజీ, ఆటోమొబైల్, ఆటో కాపొనెంట్స్, కన్స్యూమర్ సర్వీసెస్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, హెల్త్ కేర్, టెలికాం వంటి 30 కంపెనీల స్టాక్స్ ఉంటాయి. ఆయా కంపెనీలకు వచ్చే ఆదాయంలో 50 శాతానికిపైగా దేశీయంగానే సమకూరుతోంది. దీంతో దేశీయ వినియోగంపైనే ఆ కంపెనీల వృద్ధి అనేది ఆధారపడుతుంది. హెచ్‌డీఎఫ్‌సీ నిఫ్టీ ఇండియా కన్సంప్షన్ ఫండ్ మేనేజర్లుగా నందితా మెనెజెస్, అరుణ్ అగర్వాల్ పేర్లను కంపెనీ వెల్లడించింది. న్యూ ఫండ్ ఆఫర్ సమయంలో ఇన్వెస్టర్లు కనీసం రూ. 100 ఉన్నా చేరవచ్చు. ఆ తర్వాత రిటైల్ మార్కెట్లోకి ఈ స్కీమ్ వచ్చిన తర్వాత సబ్‌స్క్రిప్షన్, రిడంప్షన్ కోసం సైతం రూ. 100 నుంచి ఇన్వెస్ట్ చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. గరిష్ఠంగా ఎంతైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. అప్లికేషన్ స్టాంప్ డ్యూటీ సహా ఇతర ట్యాక్సులను కట్ చేసిన తర్వాత యూనిట్ల అలాట్మెంట్ ఉంటుందని కంపెనీ తెలిపింది. హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ అనేది హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్. దేశంలోని అతిపెద్ద మ్యూచువల్ ఫండ్లలో ఒకటి. ఈ కంపెనీని 1999, డిసెంబర్ 10న ఏర్పాటు చేశారు. అయితే, హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ కోసం అసెట్ మేనేజ్మెంట్ కంపెనీగా వ్యవహరించేందుకు 2000, జూలై 3న సెబీ నుంచి అనుమతులు ఇచ్చారు. దేశంలోని ప్రముఖ ఏఎంసీల్లో హెచ్‌డీఎఫ్‌సీ ఒకటి. లక్షల మంది ఇందులో పెట్టుబడులు పెడుతున్నారు.

## 9.40 లక్షల సబ్‌స్క్రైబర్లను కోల్పోయిన వొడాఫోన్ ఐడియా




గతేడాది డిసెంబర్‌లో ప్రైవేట్ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా భారీగా సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. ఇదే సమయంలో దిగ్గజ భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో ఎప్పటిలాగే కొత్త సబ్‌స్క్రైబర్లను సాధించాయి. మంగళవారం టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ విడుదల చేసిన డేటా ప్రకారం, సమీక్షించిన నెలలో ఎయిర్‌టెల్ కొత్తగా 54.3 లక్షల మంది కస్టమర్లను చేర్చుకోగా, జియో 29.6 లక్షల మందిని సంపాదించుకుంది. ఇక, వొడాఫోన్ ఐడియా 9.4 లక్షల మందిని, ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ 2.1 లక్షల మంది వినియోగదారులను కోల్పోయాయి. దీంతో మొత్తం వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 2025, డిసెంబర్ చివరి నాటికి 125.87 కోట్లకు పెరిగింది. ఇందులో పట్టణ ప్రాంతాల్లో 71.3 కోట్ల నుంచి 72 కోట్లకు పెరగ్గా, గ్రామీణ ప్రాంతాల్లో సబ్‌స్క్రైబర్లు 53.72 కోట్ల నుంచి 53.86 కోట్లకు పెరిగారు.


## సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు కేంద్రం కీలక ఆదేశాలు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో రూపొందిన కంటెంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐ కారణంగా ఎదురవుతున్న కొత్త సవాళ్లను అధిగమించేందుకు, ఏఐ కంటెంట్ నిబంధనలను కఠినతరం చేసింది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా లేబులింగ్ విధానం అమలు చేయడంతో పాటు టెక్నాలజీ దుర్వినియోగాన్ని పర్యవేక్షించాలని ప్లాట్‌ఫామ్‌లను కోరింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ఏఐ ఉపయోగించి సృష్టించిన కంటెంట్‌ను గుర్తించి, లేబుల్ చేసి, నియంత్రించాలని ఆదేశిస్తూ కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. డీప్‌ఫేక్‌లు, తప్పుదారి పట్టించే వీడియోలు, నకిలీ డాక్యుమెంట్లు, అసభ్య కంటెంట్ వంటి ఏఐ-జనరేటెడ్ కంటెంట్ దుర్వినియోగాన్ని ఆపే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియరీ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) సవరణ నియమాలు, 2026 కింద ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్త నియమాలు ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఏఐ-జనరేటెడ్ కంటెంట్ అత్యంత సాధారణం, యూజర్లు నిజమైన కంటెంట్ గుర్తించడం కూడా కష్టతరం కావడంతో సోషల్ ప్లాట్‌ఫామ్‌లు ఎక్కువ బాధ్యత వహించాలని ప్రభుత్వం చెబుతోంది. చట్టవిరుద్ధమైన ఏఐ-జనరేటెడ్ కంటెంట్ క్రియేట్, షేర్ చేయకుండా కట్టడి చేసేందుకు ఆటోమేటెడ్ టూల్స్, టెక్నికల్ సిస్టమ్స్ అమలు చేయాలని ప్రభుత్వం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు ఆదేశించింది.

# కాసులు కురిపిస్తోన్న స్టాక్ ఇదే

# లక్ష పెడితే రూ.5.16 లక్షలు




దేశీయ స్టాక్ మార్కెట్లో ప్రస్తుతం తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితులు, దేశాల మధ్య యుద్ధాలతో పాటు విదేశీ మదుపరులు భారీగా అమ్మకాలకు దిగుతుండడంతో భారీగా పడుతూ లేస్తూ ట్రేడింగ్ చేస్తున్నాయి. ఇలాంటి అనిశ్చిత పరిస్థితుల్లోనూ ఓ స్టాక్ అదరగొడుతోంది. తమ ఇన్వెస్టర్లపై కాసుల వర్షం కురిపిస్తోంది. కేవలం 6 నెలల కాలంలోనే ఈ స్టాక్ 416 శాతం మేర పెరిగి మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది. అదే టేక్ సొల్యూషన్స్ లిమిటెడ్ స్టాక్. ఇది ఒక స్మాల్ క్యాప్ కేటగిరీ స్టాక్. రూ.50 ధర లోపే లభించే మల్టీబ్యాగర్ స్మాల్ క్యాప్ స్టాక్ అయిన టేక్ సొల్యూషన్స్ షేరు దూసుకెళ్తోంది. ఫిబ్రవరి 10వ తేదీన 4.51 శాతం మేర లాభపడి సరికొత్త ఆల్ టైమ్ హై స్థాయిని తాకింది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.46.93 స్థాయిని ఇవాళే టచ్ చేయడం గమనార్హం. ఈ స్టాక్ 52 వారాల కనిష్ఠ ధర రూ.6.51గా ఉంది. అంటే ఏడాదిలోపే దాదాపు 600 శాతం మేర పెరిగింది. దీంతో ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందాయని చెప్పవచ్చు. ఇంట్రాడేలో ఈరోజు స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ 50లూ 0.2 శాతం మేర పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, ఇండియా- యూఎస్ ట్రేడ్ డీల్ ద్వారా సానుకూల ప్రభావంతో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. దీంతో ఈ కంపెనీ స్టాక్ మరింత పెరిగింది. ఈ స్మాల్ క్యాప్ స్టాక్ టేక్ సొల్యూషన్స్ లిమిటెడ్ 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.6.51ని 2025 ఏప్రిల్ నెలలోనే టచ్ చేసింది. ఆ తర్వాత వేగంగా కోలుకుని 591 శాతం మేర పెరిగింది. ఈ స్టాక్ తమ ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 303 శాతం మేర లాభాలు ఇచ్చింది. ఇక గత ఆరు నెలల్లో చూసుకుంటే 416 శాతం మేర లాభపడింది. ఆరు నెలల క్రితం లక్ష రూపాయలు పెట్టి షేర్లు కొనుగోలు చేసి ఉంటే ఇప్పుడు ఆ విలువ రూ.5.16 లక్షలకు పైగా అవుతాయి. అలాగే గత 3 నెలల కాలంలోనే పెట్టుబడిని దాదాపు డబుల్ చేసింది. 96 శాతం మేర లాభపడింది. ఇక గత నెల రోజుల్లో ఈ స్టాక్ 9 శాతం లాభాలు ఇచ్చింది. టేక్ సొల్యూషన్స్ ఇటీవలే ఫ్యూచర్ ప్లాన్స్ ప్రకటించింది. ఏఐ ఆధారిత స్మార్ట్ డయాగ్నోస్టిక్ అండ్ ప్రివెంటివ్ హెల్త్ కేర్ యూనిట్ వన్ మినట్ క్లినిక్ ఏర్పాటు చేస్తామని తెలిపింది. భారతీయ ప్రీవెంటివ్ హెల్త్ కేర్ రంగంలో తమ వ్యాపార విస్తరణ చేపట్టే దీర్ఘకాలిక ప్రణాళికల్లో భాగంగా ఈ ఏఐ స్మార్ట్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు సెబీ వద్ద దాఖలు చేసిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ క్రమంలోనే ఈ స్టాక్ మళ్లీ ఫోకస్ లోకి వచ్చింది. దీంతో ఈరోజు దాదాపు 5 శాతానికిపైగా పెరిగింది.

# వాహనాల రిటైల్ అమ్మకాలకు జీఎస్టీ బూస్ట్



దేశీయ వాహన పరిశ్రమలో కంపెనీలు సరికొత్త రికార్డు అమ్మకాలను సాధించాయి. ఈ ఏడాది జనవరిలో దేశీయ ఆటో పరిశ్రమ రిటైల్ అమ్మకాలు దాదాపు 18 శాతం పెరిగి 27 లక్షల యూనిట్లకు చేరాయని డీలర్ల సంఘం ఫాడా మంగళవారం ప్రకటనలో వెల్లడించింది. గతేడాది పండుగ సీజన్‌కు ముందు కేంద్రం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలకు దోహదపడ్డాయి. గత నెలలో పంటకోత, వివాహ వేడుకల సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ సానుకూలంగా ఉండటం వంటి అంశాలు కూడా అమ్మకాలు పెరిగేందుకు ప్రధాన కారణాలు. ఫాడా డేటా ప్రకారం, జనవరిలో మొత్తం రిటైల్ అమ్మకాలు

27,22,558 యూనిట్లకు చేరాయి. గతేడాది ఇదే నెలలో 23,14,940 యూనిట్లతో పోలిస్తే ఇది 17.61 శాతం పెరిగింది. ఇందులో ప్యాసింజర్ వాహనాల రిటైల్ అమ్మకాలు 7 శాతం పెరిగి 5,13,475 యూనిట్లుగా నమోదయ్యాయి. మెట్రో ప్రాంతాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు 14.43 శాతం పెరిగాయి. పట్టణ ప్రాంతాల్లో మాత్రం 2.75 శాతం వృద్ధి నమోదైంది. ముఖ్యంగా ఎస్‌యూవీ, కాంపాక్ట్ ఎస్‌యూవీ, ఎంట్రీ-లెవల్ కార్లకు తిరిగి డిమాండ్ కనిపిస్తోందని ఫాడా అధ్యక్షుడు సీ ఎస్ విఘ్నేశ్వర్ పేర్కొన్నారు. ద్విచక్ర వాహన విభాగంలో 18,52,870 యూనిట్లు, త్రీ-వీలర్ విభాగంలో 19 శాతం, కమర్షియల్ విభాగంలో 15 శాతం అమ్మకాలు పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు అధికంగా 23 శాతం పెరిగాయని ఫాడా వెల్లడించింది.

## కెనడాలో భారతీయ యువకుడి దారుణ హత్య

కెనడాలో దారుణం చోటు చేసుకుంది. టొరంటోలోని ఒక షాపింగ్ మాల్ పార్కింగ్ ఏరియాలో గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో ఓ భారతీయ యువకుడు మృతి చెందాడు. ఉద్యోగ నిమిత్తం అక్కడకు వెళ్లిన అతడు ప్రాణాలు కోల్పోగా.. కుటుంబం మొత్తం కన్నీరుమున్నీరు అవుతోంది. ఈ ఘటనతో అటు కెనడాలోని ప్రవాస భారతీయుల్లో, ఇటు బాధితుడి స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కర్ణాటకలోని బెంగళూరు రూరల్ జిల్లాకు చెందిన 37 ఏళ్ల చందన్ కుమార్... ఉద్యోగ నిమిత్తం కెనడాకు వచ్చారు. ఆరేళ్లుగా అక్కడే ఉంటూ.. ఒక ప్రైవేట్ సంస్థలో ఐటీ ప్రొఫెషనల్‌గా పని చేస్తున్నారు. అయితే శనివారం రోజు సాయంత్రం టొరంటోలోని ఒక షాపింగ్ మాల్‌కు వెళ్లారు. కారును పార్క్ చేసేందుకు పార్కింగ్ ఏరియాకు వెళ్లగా.. ఈ దారుణం చోటు చేసుకుంది. ముఖ్యంగా అప్పటికే మాటు వేసి ఉన్న ఆగంతకులు.. చందన్ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో కారు విండ్‌షీల్డ్‌కు బుల్లెట్ రంధ్రాలు పడ్డాయి. అలాగే డ్రైవర్ వైపు ఉన్న విండో పూర్తిగా ధ్వంసం అయింది. ఈక్రమంలోనే చందన్‌కు కూడా బుల్లెట్లు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. పేలుడు శబ్దాలు వినిపించడంతో స్థానికులు పోలీసులకు ఫోన్ చేశారు. హుటాహుటిన పోలీసులు రంగంలోకి దిగి.. రక్తపుమడుగులో పడి ఉన్న చందన్ కుమార్‌ను ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ చందన్ ప్రాణాలు కోల్పోయాడు. దీంతో పోలీసులు

ఈ విషయాన్ని భారత్‌లో ఉంటున్న అతడి తండ్రి నంద కుమార్‌కు ఫోన్ చేసి తెలిపారు. దీంతో అతడు గుండెలవిసేలా రోదించాడు. అసలేం జరిగిందో చెప్పమంటూ పోలీసులను బతిమాలాడు. ఈక్రమంలోనే వారు జరిగిందంతా చెప్పగా విని.. నంద కుమార్ కుప్పకూలిపోయాడు. చందన్ తండ్రి నందకుమార్ ఒక రిటైర్డ్ స్కూల్ హెడ్ మాస్టర్ కాగా.. కుమారుడి భవిష్యత్తుపై గురించి ఎన్నెన్నో కలలు కన్నాడు. కష్టపడి సంపాదించినంత డబ్బంతా పెట్టి మరీ కుమారుడిని కెనడా పంపించాడు. కానీ దురదృష్టవశాత్తు అతడు అక్కడే ప్రాణాలు కోల్పోవడంతో.. నందకుమార్ ఈ విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.

## ఇరాన్ నుంచి దిగుమతుల సమాచారాన్ని కోరిన అమెరికా

ఇరాన్ నుంచి పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసుకున్న ఆరోపణలపై, కంపెనీ నుంచి అమెరికా ఏజెన్సీ సమాచారాన్ని కోరినట్లు అదానీ గ్రూప్ సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ తెలిపింది. అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న సంస్థలతో లావాదేవీలపై దర్యాప్తులో భాగంగా, ఈనెల 4న అమెరికా ఆర్థిక శాఖకు చెందిన ఆఫీస్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ (ఓఎఫ్ఏసీ) ఈ సమాచారాన్ని కోరినట్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ వెల్లడించింది. 2025 జూన్‌లో వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదికకు సంబంధించిన చర్చల తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అమెరికా ఆంక్షల నుంచి తప్పించుకునేందుకు ఉన్న నౌకా మార్గాల్లో ఇరాన్ నుంచి ఎల్‌పీజీను అదానీ గ్రూప్ కంపెనీలు దిగుమతి చేసుకున్నాయని నివేదిక ఆరోపించింది. ఓఎఫ్ఏసీకి పూర్తిగా సహకరిస్తున్నామని, వారు అడిగిన సమాచారాన్ని ఇవ్వనున్నట్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్పష్టం చేసింది.

## లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా

లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి యూరప్ కు వెళ్లే వలసదారులకు ఇది ప్రధాన మార్గంగా మారింది. హింస, దోపిడీ, బలవంతపు చాకిరీ వంటి భయానక పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకే ప్రజలు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను అరికట్టడంతో పాటు, వలసలకు చట్టబద్ధమైన, సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ఐఓఎం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

# చపాతీలను నేరుగా మంటపై కాల్చి తింటే క్యాన్సర్ వస్తుందా?

భారతీయ ఆహారంలో చపాతీ ముఖ్యమైనది. ఎక్కువ మంది ఉత్తర భారతదేశంలో, కొంతమంది దక్షిణ భారతదేశంలో కూడా చపాతీ తింటారు. చాలామంది చపాతీలను డైరెక్ట్ మంటపై కాల్చి తింటారు, ఇది ప్రత్యేక రుచి ఇస్తుంది. కానీ నల్లటి మచ్చలు ఏర్పడితే, క్యాన్సర్ వచ్చే అనుమానం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భారతీయ ఆహార పదార్థాలలో చపాతీ కూడా ముఖ్యమైనది. ఉత్తర భారతదేశంలోనే ఎక్కువగా చపాతీ తింటారు. కానీ, దక్షిణ భారతదేశంలోనూ ఇది ప్రధాన ఆహార పదార్థాలలో ఒకటిగా ఉంది. ఎక్కువగా రాత్రి సమయంలో చపాతీని ఇక్కడ తీసుకుంటారు. అయితే, చపాతీ చేసే విధానాలు కొన్ని భిన్నంగా ఉంటాయి. చపాతీలు/రోటీలను చేసేందుకు ఎక్కువగా పెనం వాడతారు. కానీ, కొందరు మాత్రం డైరెక్టుగా పొయ్యి లేదా గ్యాస్ స్టవ్‌పైనే కాలుస్తూ ఉంటారు. నేరుగా మంటపైనే రోటీని కాల్చితే అదో రకమైన రుచి ఉంటుంది. ఈ టేస్ట్‌ను చాలా మంది ఇష్టపడి తింటూంటారు. అయితే, ఇలా చపాతీలను లేదా రోటీలను కాల్చినప్పుడు వాటిపై బాగా కాలడంతో నల్లటి మచ్చలుగా ఏర్పడతాయి. కొంచెం బొగ్గులా ఉండే వీటిని తీసుకుంటే క్యాన్సర్ వస్తుందనే ప్రచారం కూడా ఉంది. అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ విషయం గురించిన వాస్తవాలను ఇప్పుడు తెలుసుకుందాం. గురుగ్రామ్‌లోని నారాయణ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ దేబాషిష్ చౌదరి ఈ ఆందోళనను శాస్త్రీయ పరంగా వివరించారు. మంటలో కాలిన చపాతీ/రోటీ.. ఎందుకు అనారోగ్యం కలిగిస్తుంది?.. చపాతీ నేరుగా మంటలో ఉడికినప్పుడు నల్లటి మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు రుచి కోసం కొంత మంది ఆస్వాదిస్తారు, కానీ ఎక్కువ వేడిలో వండినప్పుడు కొంత రసాయనాలు, పాలీసైక్లిక్ ఆర్మొమాటిక్ హైడ్రోకార్బన్లు, అక్రిలామైడ్ వంటి పదార్థాలు



ఉత్పన్నమవుతాయి. ఇవి అధిక పరిమాణంలో, తరచుగా తినడం వల్ల క్యాన్సర్ ప్రమాదంతో సంబంధం కలిగే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యాన్సర్‌కు నేరుగా సంబంధముందా?.. "నేరుగా మంటపై చపాతీ కాల్చడం, క్యాన్సర్ మధ్య ప్రత్యక్ష సంబంధం లేదు. క్యాన్సర్ ఒక సంక్లిష్ట వ్యాధి. పొగాకు, మద్యం, ఒత్తిడి, జీవనశైలి, అసమతుల్య ఆహారం వంటి అనేక కారణాలు ప్రభావితం చేస్తాయి. ఒక్క చపాతీ అలవాటు కారణం కాదు." అని డాక్టర్ చౌదరి స్పష్టం చేశారు. ఎంత తింటే ప్రమాదం.. చిన్న కాలిన మచ్చలున్న చపాతీని అప్పుడప్పుడు తినడం ప్రమాదకరం కాదు. ఒకేసారి ఎక్కువగా, తరచుగా, కాలిన చపాతీ/ఫుడ్ తీసుకోవడం వల్ల సమస్య మొదలవుతుంది. చపాతీ కాలిన మచ్చలు పెద్ద సమస్య కాదు కానీ.. ధూమపానం, ప్రాసెస్ చేసిన ఆహారం, ఎక్కువ చక్కెర, వ్యాయామం లేకపోవడం, నిద్రలేమి, దీర్ఘకాలిక ఒత్తిడి.. ఇవే ప్రధాన క్యాన్సర్ కారణాలు. అందుకే ఒకటి రెండు సార్లు ఇలాంటి చపాతీలు తినడం అంత హానికరమేమీ కాదని అన్నారు. గ్యాస్ మంటపై నేరుగా వండిన చపాతీని క్యాన్సర్ కలిగించే ఆహారంగా చూడవద్దు. మితమైన వినియోగం సురక్షితం. ఎక్కువగా కాలిన ఆహారాన్ని తరచుగా తీసుకోవడాన్ని మాత్రం పరిమితం చేయాలి. వంట పద్ధతులను సందేహం కాకుండా సమతుల్యతతో చూడండి. వైవిధ్యమైన ఆహారం, శారీరక చురుకుదనం, నిరూపిత ప్రమాదకారకాలను నివారించడం.. ఆరోగ్యకరమైన జీవనశైలికి ముఖ్యమైన వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఎండు మాంసం కూర ఇలా చేస్తే.. ఎవరైనా ఆహా ఓహో అంటూ తినాల్సిందే!



ఎండు మాంసం కర్రీ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. పల్లెటూరిలో ఈ కూరను ఎక్కువగా చేసుకుని తింటారు. కొందరు దీనిని వట్టి తునకలు అని కూడా అంటారు. తెలిసిందే కదా మటన్ కి ఉప్పు, పసుపు పట్టించి చేసే కూరనే ఎండు మాంసం కూర. ఇది తెలుగు రాష్ట్రాల్లో చాలా ఫేమస్. ఎండు మాంసం కూరను అన్నం, చపాతీల్లో వేసుకుని తింటారు. బాలింతలకు ఇది సూపర్ ఫుడ్ అని చెప్పొచ్చు.

కావాల్సిన పదార్థాలు : పావు కిలో ఎండు మాంసం (మటన్), చిన్న ఉల్లిపాయలు, 2 పచ్చిమిర్చి, 2 టేబుల్ స్పూన్స్ అల్లం వెల్లుల్లి పేస్ట్, 2 టేబుల్ స్పూన్స్ కారం, అర టీ స్పూన్ పసుపు, అర టీ స్పూన్ ధనియాల పొడి, అర టీ స్పూన్ గరం మసాలా, 2 టేబుల్ స్పూన్స్ నూనె, 2 టేబుల్ స్పూన్స్ చింతపండు తీసుకోవాలి. ముందుగా ఎండు మాంసం ముక్కలను శుభ్రపరిచి, వాటిని వేడి నీటిలో 10 నిముషాల పాటు ఉంచాలి. ఇలా చేయడం వలన అవి తినడానికి మెత్తగా అవుతాయి. ఇక ఇప్పుడు పాన్ లో ఆయిల్ వేసి, పచ్చిమిర్చి, కరివేపాకు, ఉల్లిపాయ ముక్కలు వేసి రంగు మారే వరకు బాగా వేయించాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, నానబెట్టిన ఎండు మాంసం ముక్కలు వేసి 5 నిముషాల పాటు వేయించాలి. కొద్దీ సేపటికి కారం, రుచికి సరి పడినంత ఉప్పు వేయాలి. అంతే, ఎండు మాంసం కూర రెడీ.

# పాక్ కలరింగ్ మామూలుగా లేదుగా..!

ఓవైపు యుద్ధాలు.. ఇంకోవైపు కరువు కాటకాలు.. అన్నింటికీ మించి పేదరికం, అప్పుల కుప్పలు. ఇవన్నీ ఆ దేశంలో తాండవిస్తుంటే.. ఇంకోవైపు ఫ్యాషన్ షోలతో మా దేశం దూసుకుపోతోందని నమ్మించాలని చూస్తోంది దాయాది దేశం. లాహోర్‌లో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగిన ఒంంఓ ఫ్యాషన్ వీక్ జరిగింది. ఓవైపు యుద్ధాలు.. ఇంకోవైపు కరువు కాటకాలు.. అన్నింటికీ మించి పేదరికం, అప్పుల కుప్పలు. ఇవన్నీ ఆ దేశంలో తాండవిస్తుంటే.. ఇంకోవైపు ఫ్యాషన్ షోలతో మా దేశం దూసుకుపోతోందని నమ్మించాలని చూస్తోంది దాయాది దేశం. లాహోర్‌లో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగిన ఒంంఓ ఫ్యాషన్ వీక్ జరిగింది. ఈ ఫ్యాషన్ వీక్‌లో పాకిస్తాన్‌కు చెందిన మోడల్స్ లేటెస్ట్ ట్రెండీ దుస్తులతో కనిపించారు. ఈ ఫ్యాషన్ వీక్ పాకిస్తాన్‌కు చాలా కీలకం. ఎందుకంటే పాక్‌లో ఉన్న ప్రముఖ డిజైనర్లు, టాప్ మోడల్స్‌తో తమ టాప్ కలెక్షన్స్‌ను ప్రదర్శించారు. ఈసారి కూడా ప్రముఖ మోడల్స్‌ను దించారు. తమ లేటెస్ట్ ట్రెండ్స్‌ను చూపించారు. చిట్టిపొట్టి దుస్తుల నుంచి.. బ్రైడల్ కలెక్షన్స్ వరకు మోడల్స్ ర్యాంప్‌పై వయ్యారంగా నడుస్తూ ప్రదర్శించారు.




ఈ ఫ్యాషన్ వీక్‌ను 120 దేశాల్లో లైవ్ టెలికాస్ట్ చేసింది పాకిస్తాన్. ఎందుకంటే తమ దేశం గురించి గొప్పలు చెప్పకోడానికి ఏదో ఓటి చూపించుకోవాలిగా..! అదే లక్ష్యంతో ఫ్యాషన్ వీక్‌ను నిర్వహించింది. ఓవైపు బలూచిస్తాన్ తమ ఆర్మీపై విరుచుకుపడుతున్న సంగతిని పట్టించుకోవడంలేదు. ఆఫ్ఘనిస్తాన్ నిర్వహిస్తున్న మిషన్స్‌పైనా పెద్దగా పట్టింపులేదు. పైగా భారత్‌తో ఏళ్ల తరబడి కయ్యం పెట్టుకోవడం.. ఇప్పుడు క్రికెట్ దగ్గర తమ రాజకీయం చేస్తూ భారత్‌తో మ్యాచ్‌ను కూడా బాయ్‌కాట్ చేసింది పాకిస్తాన్. ఇన్ని తప్పులు, లోపాలు, దారుణాలు కప్పిబుచ్చుకునేందుకు ఇలాంటి ఫ్యాషన్ షోలను నిర్వహిస్తూ పైకి గంభీరాలకు పోతోంది. ఈ ఫ్యాషన్ షో? భారీ భద్రత నడుమ జరిగింది. ఎందుకంటే ఎక్కడి నుంచి ఏ ముష్కరుడు వచ్చి దాడులు చేస్తాడో అన్న భయం ప్రభుత్వంలో ఉంది. అసలే మహిళలపై కఠినంగా వ్యవహరించే గ్రూపులు చాలా ఉన్నాయి. అలాంటి వారి నుంచి రక్షించుకునేందుకు ఈ ఫ్యాషన్ వీక్‌ను భారీ భద్రత నడుమ నిర్వహించారు.

# ఆ నూనెలే గుండెలను కుళ్ల బొడుస్తున్నాయ్

తాజాగా చేసిన పరిశోధనల్లో ఆరోగ్య నిపుణులు నమ్మలేని నిజాలను బయట పెట్టారు. పెరుగుతున్న ఈ గుండెపోటు మరణాలకు క్వాలిటీ లేని వంట నూనెలే కారణమని తేల్చేసారు. తక్కువ ధరలో దొరికే నూనెల పైన కూడా ప్రభుత్వం టెస్ట్ లు చేసి, నాణ్యత లేకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. ఇప్పటికే ఎంతో మంది గుండె పోటుతో మరణించారు. అయితే, ఇవి రోజు రోజుకు పెరుగుతున్నాయి. అసలు, వీరికి సడెన్ గా గుండె పోటు ఎందుకొచ్చిందో ఇంత వరకు సరైన కారణాలు బయటకు రాలేదు.మనం ఎంత నూనె వాడుతున్నాం అనే దానికంటే, నాణ్యత ఉన్నది వాడుతున్నామా? లేక నాణ్యత లేనిది వాడుతున్నామా? అనేది తెలుసుకోవడం ముఖ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఇంకో ముఖ్యమైన విషయం ఏంటంటే మనం వాడే ఏ ఒక్క నూనె కూడా మనకి అన్ని పోషకాలను అందించలేదు. కాబట్టి, నెలకి ఒకటి వాడుకోవడం బెటర్. లేదా అన్ని రకాల నూనెలను మిక్స్ చేసి వంటలకు వాడటం మంచిదని చెబుతున్నారు. మనం రోజూ వంటకు వాడే నూనెల్లో ఒమేగా-6 అధికంగా ఉంటుంది. మరి, దానికి తగ్గ ఒమేగా-3 ఫుడ్స్ ను బ్యాలెన్స్ చేయకపోతే గుండె జబ్బులు ఎక్కువుతాయనిఎం గట్టిగా హెచ్చరించారు. ఇప్పటి నుంచి వైద్యులు మందులతో పాటు వంట నూనె ఏది వాడాలో కూడా చెప్పాలని సూచించారు. దీని వలన కొలెస్ట్రాల్ లెవెల్స్ కూడా పెరగకుండా ఉంటాయని నిపుణులు వెల్లడించారు.



## ధర్మసంస్థాపనకు శ్రమించిన తాపసి

నవీన భారతదేశ సంస్కర్తలలో అగ్రగణ్యుడు దయానంద. స్వరాజ్ నినాదాన్ని తొలిసారి నినదించి భారతీయుల మనసులలో చొప్పించిన దేశభక్తులు దయానంద సరస్వతి జయంతి. స్వామి దయానంద సరస్వతి (ఫిబ్రవరి 12, 1824 – అక్టోబర్ 30, 1883) ఆర్య సమాజ్ స్థాపకుడు, అజ్ఞానాంధకారం, దారిద్ర్యం, అన్యాయన్ని ఎదురించి పోరాడిన ముని. హిందు ధర్మసంస్థాపనకు నడుం బిగించిన ఋషి. 1857 ప్రథమ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించి, ఎందరో స్వాతంత్ర్య సమర యోధులకు ప్రేరణ అయిన దేశభక్తులు. భారతదేశం భారతీయులకే అనే "స్వరాజ్" నినాదాన్ని మొదటి సారిగా ప్రవచించినది ఆయనే. వేదాలను అంత చక్కగా అధ్యయనం చేసిన వారు భారత దేశంలో మరొకరు లేరు అని ఈయన గురించి స్వయంగా అరవిందుల వారే అన్నారు. దయానంద సరస్వతి ఫిబ్రవరి 12, 1824లో గుజరాత్ లోని ఠంకార అనే గ్రామంలో ఒక వర్తక కుటుంబంలో జన్మించారు. ఆయన అసలు పేరు మూలశంకర్.ఆయన తండ్రి ఒక మహా శివభక్తుడు, పద్నాలుగేళ్ల ప్రాయంలో ఒక శివరాత్రి నాడు శివలింగంపై విసర్జిస్తున్న మూషికాలను చూసి, ధర్మం పేరిట జరిగే మోసాలు మూఢనమ్మకాలు గ్రహించి 1846లో భగవంతుడిని వెతకడానికి ఇల్లు వదిలి వెళ్లారు. ఈ ప్రయాణంలో ఎందరో యోగులు మునుల సాంగత్యంలో గడిపి దయానంద అన్న నామం పొందారు. భగవంతుని తపనలో భ్రమిస్తూ మథురలోని స్వామి విరజానంద సరస్వతి వద్దకు చేరుకున్నారు. అక్కడే వేదోపనిషత్తులను ఔపోసనం పట్టి గురువు ఆజ్ఞ మేరకు దేశమంతట ప్రబోధించుటకు బయలు దేరారు. ప్రయాణ మార్గమున దేశ స్థితిగతులు, దీనమైన శోచనీయమైన హిందు సమాజమును అవగాహన చేసుకున్నారు. భారతావని బ్రిటిష్ పాలనలో ఉంది. ఒకప్పుడు విశ్వమానవ సామ్రాజ్యానికి, ధర్మ సంస్కృతులకు కేంద్రమైన భారతదేశం ఆ సమయం లో అపారమైన దరిద్రంలో స్వయం వినాశనానికి పరుగులి డుతుండడం చూసి శోకించాడు. హిందు సమాజం ఎటువైపు నుండి చూసినా కుల, మత వర్గ విభేదాలతో ఖండములగు చున్నది. అంధ విశ్వాసం, అంటరానితనం, సతి, బాల్య వివాహాలు ధర్మం పేరుతో జరుగుతున్న అవాంఛనీయమైన ఆచారాలు చూసి చలించిపోయారు. భారత దేశాన్ని, హిందు సమాజాన్ని జాగృత పరచాలని సంకల్పించి ఎన్నో పురోగామి సంస్కరణలు చేపట్టారు. అందులో భాగంగా సతి, బాల్య వివాహాలు, అంటరానితనం, వరకట్న దురాచారాన్ని బహిష్కరించారు. స్త్రీ విద్య పరిచయం చేసారు. ఆ ప్రయాణంలో ఎందరో యోగులు మునుల సాంగత్యంలో గడిపి దయానంద అన్న నామం పొందారు. భగవంతుని తపనలో భ్రమిస్తూ మథుర లోని స్వామి విరజానంద సరస్వతి కడకు చేరుకున్నారు, అక్కడే వేదోపనిషత్తులను ఔపోసనం పట్టి గురువు ఆజ్ఞ మేరకు దేశమంతట ప్రబోధించుటకు బయలు దేరారు. ప్రయాణ మార్గమున దేశ స్థితిగతులు, దీనమైన శోచనీయమైన హిందు సమాజమును అవగాహన చేసుకున్నారు. భారతావని బ్రిటిష్ పాలనలో ఉంది, ఒకప్పుడు విశ్వ మానవ సామ్రాజ్యానికి, ధర్మ సంస్కృతులకు కేంద్రమైన దేశం ఇప్పుడు, అపారమైన దరిద్రంలో స్వయం వినాశనానికి పరుగులి డుతుండడం చూసి శోకించాడు. హిందు సమాజం ఎటువైపు నుండి చూసినా కుల, మత వర్గ విభేదాలతో ఖండములగుచున్నది. అంధ విశ్వాసం, అంటరానితనం, సతి, బాల్య వివాహాలు ధర్మం పేరుతో జరుగుతున్న అవాంఛనీయమైన ఆచారాలు చూసిచలించి పోయి వాటిని ఛేదించడానికి 'పాఖండ ఖండిని' అన్న పతాకాన్ని ఆవిష్కరించారు. ధర్మసంస్థాపనకు శాశ్వత సంస్థగా, దేశ సంఘ సంస్కరణకు పునాదిగా, 10 ఏప్రిల్ 1875 న ముంబాయి నగరంలో మొదటి ఆర్యసమాజము స్థాపించారు. మేడంకామా, గురుదత్ విద్యార్థి, వినాయక్ దామోదర్ సావర్కార్, లాలా హర్‌దయాళ్, మదన్‌లాల్ ధింగ్రా, రాంప్రసాద్ బిస్మల్, మాహాదేవ గోవిందరనడే, స్వామి శ్రద్ధానంద, మహాత్మా హంసరాజ్, లాలా లజపతిరాయ్ తదితరులు ఆయనచే ప్రభావితు లైనారు. ఈయన రచించిన సత్యార్థ ప్రకాష్ గ్రంథం సుప్రసిద్ధమైనది. మత మార్పిడిలు చేసిన వారిని తిరిగి హిందూ మతంలోకి రప్పించడానికి శుద్ధిఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో దయానంద సరస్వతి పెక్కుమందికి కంట్లో నలుసు అయినారు. ఏడు సార్లు విష ప్రయోగాలు జరిగిననూ బస్తి, న్యోళి అనే యోగ ప్రక్రియ ద్వారా ప్రేగులను ప్రక్షాళనము చేసుకుని వాటిని విఫలము చేసినను, చివరిసారిగా అక్టోబర్ 30, 1883 దీపావళి సాయంత్రము జరిగిన విష ప్రయోగంతో క్షీణిస్తూ ఓంకార నాదంతో సమాధి అవస్థలో మోక్షాన్ని పొందారు. ఆయన తన వాదనలను, ఉద్యమాన్ని సమర్థిస్తూ అథర్వణ, యజుర్వేదం వంటివి భాష్యం చేసిన వేద భాష్యకారుడు. 30 అక్టోబరు, 1883న దయానంద సరస్వతి మరణించారు.

# పవర్‌స్టార్ కోసం క్రేజీ ప్లాన్..ఫ్యాన్స్‌కు పూనకాలే?



ఆకాన్షా రంజన్ కపూర్ ఎలక్ట్రిక్ బ్లూలో దేశీ దివా గ్లామ్‌ను ప్రసరిస్తుంది



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ -ఓజీ- బ్లాక్ బస్టర్‌తో మళ్లీ ట్రాక్‌లోకి వచ్చేశారు. సుజీత్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ పవన్ ఫ్యాన్స్‌ని ఫుల్ ఖుషీ చేసింది. బాక్సాఫీస్ వద్ద భానీ విజయాన్ని సాధించి వసూళ్ల పరంగానూ రికార్డులు సృష్టించింది. గత ఏడాది విడుదలైన సౌత్ సినిమాల్లో అత్యధిక వసూళ్లని రాబట్టిన మూవీగా నిలిచింది. పవన్ యుఫోరియా కారణంగా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లమేర కలెక్షన్స్‌ని రాబట్టిన విషయం తెలిసిందే. ఈ మూవీ అందించిన జోష్‌తో పవన్ ఇప్పుడు -ఉస్తాద్ భగత్‌సింగ్-లో నటిస్తున్న విషయం తెలిసిందే. -గబ్బర్‌సింగ్- వంటి బ్లాక్ బస్టర్ హిట్ మూవీ తరువాత హరీష్ శంకర్, పవన్ కల్యాణ్ కలిసి చేస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో, సినీ లవర్స్‌లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇందులో పవన్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నాడు. శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికే అంచనాలు పెంచేసిన ఈ క్రేజీ యాక్షన్ డ్రామాని మార్చి 26న భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు.

సత్యదేవ్, అశుతోష్ రాణా, నవాబ్ షా, గౌతమి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దళపతి విజయ్ హిట్ మూవీ -థేరీ- దీనికి ఆధారమని ప్రచారం జరుగుతోంది. కానీ హరీష్ శంకర్ మాత్రం ఇది రీమేక్ కాదని వాదిస్తున్నాడు. ఇదిలా ఉంటే దీని తరువాత పవన్ కల్యాణ్ స్టైలిస్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డితో ఓ భారీ యాక్షన్ డ్రామాని చేయనున్న విషయం తెలిసిందే. వక్కంతం వంశీ స్టోరీ అందిస్తున్న ఈ మూవీని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. ఇది అన్నా దమ్ముల నేపథ్యంలో సాగే పవర్ ఫుల్ స్టోరీ అని తెలుస్తోంది.

అంతా ఓకే మరి తమ్ముడిగా పవన్‌కు ఎవరు నటిస్తారు? అన్నది ఇప్పుడు అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఓ క్రేజీ హీరోని పవన్‌కు సోదరుడి క్యారెక్టర్ కోసం సురేందర్ రెడ్డి ట్రై చేస్తున్నారట. తను ఓకే అంటే థియేటర్లలో పూనకాలేనని తెలుస్తోంది. ఇంతకీ పవన్ కల్యాణ్‌కు తమ్ముడిగా సురేందర్‌రెడ్డి ట్రై చేస్తున్న యంగ్ హీరో మరెవరో కాదని, రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ అని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ -రౌడీ జనార్థన-, -రణబాలి- వంటి పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నాడు.

ఈ రెండు కూడా తనకు చాలా ఇంపార్టెంట్. ఇలాంటి సమయంలో విజయ్ దేవరకొండ...పవన్ కోసం తమ్ముడిగా నటిస్తాడంటే కష్టమే. ఆ అవకాశం లేదు. కానీ సురేందర్‌రెడ్డి ట్రై చేస్తే అవుతుందని ఓ వర్గం అంటున్నారు. ఏది ఏమైనా వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ ..సురేందర్‌రెడ్డి ఆఫర్‌ని అంగీకరించే అవకాశమే లేదని, పవన్‌కు తను తమ్ముడి కనిపించకపోవచ్చని రౌడీ ఫ్యాన్స్ అంటున్నారు.

## ఆ హీరోకు ఎవరూ సాటి లేరు



ఒకప్పుడు టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న నటి లయడ దాదాపు పదేళ్ల క్రితం సినిమాలకు గుడ్‌బై చెప్పి అమెరికాలో స్థిరపడ్డ సంగతి తెలిసిందే. కుటుంబ జీవితం, వ్యక్తిగత ప్రాధాన్యాలకే ఎక్కువ సమయం కేటాయించిన లయ, మళ్లీ సినిమాల వైపు చూస్తారని అప్పట్లో ఎవ్వరూ ఊహించలేదు. కానీ కాలం మారింది. సోషల్ మీడియాలో ఆమె చేసిన డ్యాన్స్ రీల్స్ ఒక్కసారిగా వైరల్ కావడంతో, లయ పేరు మళ్లీ ఇండస్ట్రీలో చర్చకు వచ్చింది. అదే పాపులారిటీ ఇప్పుడు ఆమె రీ-ఎంట్రీకి బలమైన పునాది అయింది.

**విజయేంద్రవర్మలో బాలయ్యతో కలిసి నటించిన లయ**

ప్రస్తుతం లయ, శివాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న సాంప్రదాయిని సుప్పిణి సుద్ధపూసణి అనే వెబ్ ఫిల్మ్‌తో గ్లామర్ ప్రపంచంలోకి మరోసారి అడుగుపెడుతున్నారు. ఈ నేపథ్యంలో లయ ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో నందమూరి బాలకృష్ణ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. 2004లో విడుదలైన విజయేంద్ర వర్మ సినిమాలో బాలకృష్ణ సరసన హీరోయిన్‌గా నటించిన అనుభవాన్ని గుర్తు చేసుకున్న లయ, ఆయనపై ప్రశంసల జల్లు కురిపించారు.

**ఆయన చాలా ప్రొఫెషనల్**

బాలకృష్ణ గారు ఎంతో ప్రొఫెషనల్ అని, సెట్స్‌లో ఆయనతో కలిసి పని చేయడం చాలా సులువుగా ఉంటుందని, ఆయన అందరినీ నవ్విస్తూ, పాజిటివ్ ఎనర్జీతో వాతావరణాన్ని హాయిగా ఉంచుతారని, డిసిప్లిన్, టాలెంట్ విషయంలో ఆయనకు ఎవరూ సాటి లేరంటూ లయ చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లో మళ్లీ ఆయనతో కలిసి నటించాలని తన కోరికను కూడా ఆమె ఈ సందర్భంగా బయటపెట్టారు.

**ఆ కాంబో మళ్లీ కుదిరేనా?**

ఇప్పటి ట్రెండ్‌ను గమనిస్తే, సీనియర్ హీరోలు తమ వయసుకు దగ్గరగా ఉన్న హీరోయిన్లతో జోడీ కట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో బాలకృష్ణ లాంటి స్టార్, డబుల్ రోల్స్ చేసే కథల్లో లయ లాంటి సీనియర్ హీరోయిన్ తో అయితే స్క్రీన్‌పై మంచి బ్యాలెన్స్ కుదిరే అవకాశం ఉందనే అభిప్రాయం కూడా వినిపిస్తోంది. లయబాలయ్య కాంబినేషన్ మళ్లీ రిపీట్ అయితే ప్రేక్షకుల్లో నాస్టాల్జియా ఫీలింగ్‌తో పాటు కొత్త ఇంట్రెస్ట్ కూడా ఏర్పడే అవకాశముంది.

అయితే లయ రీ-ఎంట్రీ విషయానికి వస్తే, నితిన్ నటించిన 'తమ్ముడు' సినిమా ఆమెకు ఆశించిన స్థాయిలో గుర్తింపు తీసుకురాలేదు. అయినప్పటికీ ఆమె ఆశలు ఇప్పుడు శివాజీ వెబ్ ప్రాజెక్ట్‌పైనే ఉన్నాయి. ఈ సినిమా గనుక హిట్ అయితే, లయ కెరీర్‌కు ఇది టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అప్పుడు ఆమెకు మళ్లీ పెద్ద సినిమాల నుంచి, ముఖ్యంగా సీనియర్ హీరోల సరసన నటించే ఆఫర్లు వచ్చే ఛాన్సుంది. మొత్తానికి, లయ సెకండ్ ఇన్నింగ్స్‌పై టాలీవుడ్ ఆసక్తిగా ఎదురుచూస్తోంది.



ఆకాంక్ష శర్మ ఎమరాల్డ్ గ్రీన్ కో-ఆర్డ్ సెట్‌లో బోల్డ్ మరియు గ్లామరస్‌గా ఉంది